TGTEL/26/A0320

# భారతీయ వెలుగు

జాతీయ తెలుగు దిన పత్రిక




బుధవారం జనవరి 21, 2026 | సంపుటి :01 | సంచిక :06 | రంగారెడ్డి | గున్నాల లావణ్య | పేజీలు -12 | వెల-5

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,

# నితిన్ నబీన్ నా బాస్..

## ప్రధాని మోదీ ఆసక్తికర వ్యాఖ్యలు



- కొత్త బాస్: భాజపా జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన నితిన్ నబీన్ ఇప్పుడు తనకు 'బాస్ అని, తాను ఒక సాధారణ పార్టీ కార్యకర్తనని ప్రధాని మోదీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.
- ప్రజాస్వామ్య విలువలు: భాజపాలో ఒక సామాన్య కార్యకర్త కూడా జాతీయ అధ్యక్షుడిగా ఎదగగలరని, పార్టీలో నిర్ణయాలన్నీ ప్రజాస్వామ్యయుతంగానే జరుగుతాయని మోదీ పేర్కొన్నారు.
- లక్ష్యం ఒక్కటే: నాయకత్వం మారినా పార్టీ గమ్యం మారదని, దేశ సేవ మరియు ప్రజా సేవ చేయడమే తమ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

భాజపా జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్ బాధ్యతలు చేపట్టారు . ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. నితిన్ నబీన్‌ను ప్రశంసించారు. ఇప్పుడు నబీన్ తనకు బాస్ అంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. దిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో ప్రధాని మోదీ సమక్షంలో కమల దళపతిగా నితిన్ ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. నబీన్ తనకు బాస్ అని, తాను సాధారణ పార్టీ కార్యకర్త అని వ్యాఖ్యానించారు. 'భాజపాలో సాధారణ కార్యకర్త కూడా జాతీయ అధ్యక్షుడు కాగలరు. భాజపాలో నిర్ణయాలు, ఎంపిక అన్నీ.. ప్రజాస్వామ్యయుతంగానే ఉంటాయి. దేశ సేవ, ప్రజాసేవ లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు పనిచేస్తున్నారు. గతంలో ఆడ్వాణీ, వెంకయ్యనాయుడు నేతృత్వంలో ఘన విజయాలు సాధించాం. అందరి కృషితోనే మూడుసార్లు అధికారంలోకి వచ్చేలా పార్టీ ఎదిగింది. గ్రామస్థాయి నుంచి జాతీయస్థాయి వరకు పార్టీ నిర్మాణం పటిష్టంగా ఉంది. భాజపా కార్యకర్తను అనిపించుకోవడమే నాకు గర్వకారణం. భాజపాలో ప్రత్యేకంగా పదవులు, బాధ్యతలు ఇవ్వాల్సిన అవసరం లేదు. ప్రతిఒక్క కార్యకర్త స్వయంగా బాధ్యతలు తీసుకోవాలి. బాధ్యతలు ఒకరి నుంచి ఒకరికి మారతాయి.. లక్ష్యం మారదు. నాయకత్వం మారినా.. మన గమ్యం మారదు. భాజపా చేతిలోనే దేశం సురక్షతంగా ఉంటుందని ప్రజలు భావిస్తున్నారు. సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు మరింత చేరువ కావాలి' అని మోదీ అన్నారు.

కమల దళపతిగా నితిన్ నబీన్

45 ఏళ్ల నితిన్ నబీన్ కమల దళపతిగా నిన్న ఏకగ్రీవంగా ఎన్నికైన సంగతి తెలిసిందే. పార్టీ చరిత్రలోనే చిన్న వయసులో జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన ఘనతను ఆయన సాధించారు. ఉమ్మడి బిహార్ నుంచి పార్టీ అధ్యక్ష స్థాయికి చేరిన తొలినేతగా నబీన్ నిలిచారు.

## ఒక్కో పోస్టింగ్‌కు రూ.కోటి లంచం: బదిలీల్లో రూ.366కోట్ల కుంభకోణం

కొన్ని నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో తమిళనాడు ప్రభుత్వంపై అవినీతి ఆరోపణలు వెల్లువెత్తాయి. తమిళనాడు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ వాటర్ సప్లయ్ విభాగంలో రూ.366 కోట్ల మేర అవినీతి చోటుచేసుకున్నట్లు ఆరోపణలున్నాయి.




2లో

## వివేకా హత్య కేసు.. తదుపరి దర్యాప్తు అవసరముందా? లేదా?: సీబీఐని ప్రశ్నించిన సుప్రీంకోర్టు



2లో

## భారీ నష్టాల్లో ముగిసిన సూచీలు.. ?9 లక్షల కోట్లు ఆవిరి



2లో

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లో ముగిశాయి. ప్రపంచ వాణిజ్యంలో నెలకొన్న అనిశ్చిత పరిస్థితులు, విదేశీ మదుపర్ల అమ్మకాలు మన సూచీలపై ప్రభావం చూపాయి. ముఖ్యంగా ఐటీ స్టాక్స్ అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. సెన్సెక్స్ ఓ దశలో 1200 పాయింట్లకు పైగా నష్టపోగా.. నిఫ్టీ కూడా 25,200 దిగువకు చేరింది. తర్వాత కాస్త కోలుకున్నాయి.

## గత ప్రభుత్వ రీసర్వే అంతా తప్పుల తడకలే: మంత్రి అనగాని



2లో

అమరావతి: కూటమి ప్రభుత్వ హయాంలో పూర్తి కచ్చితత్వంతో రీసర్వే 2.0 చేపడుతున్నట్లు రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్

## సంక్రాంతి రద్దీ.. ఏపీఎస్ఆర్టీసీ సరికొత్త రికార్డు




2లో

అమరావతి: ఆదాయార్జనలో ఏపీఎస్ ఆర్టీసీ సరికొత్త రికార్డు నెలకొల్పింది. సంక్రాంతి రద్దీ నేపథ్యంలో జనవరి 19న ఒక్కరోజే సంస్థకు రూ.27.68 కోట్ల ఆదాయం వచ్చినట్లు అధికారులు తెలిపారు.

## ఇజ్రాయిలీ స్టార్టప్‌లతో తెలంగాణలో పైలట్ ప్రోగ్రామ్స్

దావోస్: దావోస్ పర్యటనలో ఉన్న తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి.. ఇజ్రాయెల్ ఇన్నొవేషన్ అథరిటీ ఛైర్మన్ అలోన్ స్టోపెల్‌తో భేటీ అయ్యారు. ఏఐ, హెల్త్‌టెక్, అగ్రి-టెక్, సైబర్ సెక్యూరిటీ, ఏరోస్పేస్ రంగాల్లో తెలంగాణకు ఇజ్రాయెల్ మద్దతు ఇవ్వనున్నట్లు తెలంగాణ సీఎంవో వెల్లడించింది. ఈ భాగస్వామ్యం ద్వారా ఇజ్రాయిలీ స్టార్టప్‌లతో తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో పైలట్ ప్రోగ్రామ్స్ నిర్వహించనున్నట్లు తెలిపింది. ఇజ్రాయిలీ ప్రతినిధుల భేటీలో సీఎంతోపాటు మంత్రులు శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.



## సిట్ విచారణకు హాజరైన మాజీ మంత్రి హరీశ్‌రావు



హైదరాబాద్: ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు సిట్ విచారణకు హాజరయ్యారు. కొద్దిసేపటి క్రితం జూబ్లీహిల్స్ పీఎస్‌కు ఆయన చేరుకున్నారు. హరీశ్‌రావు వెంట న్యాయవాదులను పీఎస్ లోపలికి పోలీసులు అనుమతించలేదు. పోలీస్‌స్టేషన్ వద్ద భారీగా పోలీసులు మోహరించారు. ఈ కేసులో విచారణకు హాజరుకావాలని హరీశ్‌రావుకు సోమవారం సిట్ నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఆయన జిల్లా పర్యటనలో ఉండటంతో సిట్ సిబ్బంది నోటీసులను కోకాపేటలోని ఆయన ఇంట్లో ఇచ్చి వెళ్లారు.

పేజి 2లో

# సిట్ విచారణ కాదు.. పిచ్చి విచారణ: కేటీఆర్

## ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణపై కేటీఆర్ స్పందించారు.



2లో

## భారత్‌తో వాణిజ్య ఒప్పందం..

### మదర్ ఆఫ్ ఆల్ డీల్స్: ఈయూ చీఫ్



భారత్-ఐరోపా యూనియన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కోసం చర్చలు జరుగుతున్నాయి. ఆ డీల్ దాదాపు ఖరారయ్యే దశలో ఉంది. దీనిని ఉద్దేశించి యూరోపియన్ కమిషన్ ప్రెసిడెంట్ ఉర్సులా వాన్ డెర్ లెయెన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

"ఈ ఒప్పందం దిశగా ఇంకా చేయాల్సిన పని ఉంది. మనం చరిత్రాత్మక వాణిజ్య ఒప్పందం కుదుర్చుకునే దిశగా పయనిస్తున్నాం. కొందరు దీనిని మదర్ ఆఫ్ ఆల్ డీల్స్‌గా పిలుస్తారు. దీనివల్ల కోట్లాదిమంది ప్రజలకు వస్తువులు, సేవలు ఎగుమతి-దిగుమతి చేసుకొనే సౌలభ్యం కలుగుతుంది. ఇది ప్రపంచ జీడీపీలో 25శాతానికి సమానం" అని దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో ఉర్సులా వెల్లడించారు.వచ్చే వారం ఆమె భారత్‌లో పర్యటించే అవకాశాలు ఉన్నాయి.

2లో

# సంపాదకీయం

## విధాన వైకల్యాలలో భారత దౌత్యనీతి

భారత విదేశాంగ విధానం ఎవరి పర్యవేక్షణలో అమలు అవుతున్నది? ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వ విదేశాంగ విధానాన్ని స్ఫుటంగా వ్యక్తీకరించడంలో, గట్టిగా సమర్థించడంలో ప్రభావదాయక పాత్ర నిర్వహిస్తోన్న విదేశాంగ మంత్రి జైశంకర్ అన్నది ఆ ప్రశ్నకు స్పష్టమైన సమాధానంగా కనిపిస్తోంది. అయితే సౌత్ బ్లాక్ (విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ నెలవు) విధానాలను నిర్ణయిస్తున్నది, నిర్దేశిస్తున్నది ఎవరు అని జైశంకర్ సైతం ఆశ్చర్యపోక తప్పని పరిణామాలు సంభవిస్తున్న రోజులివి. బంగ్లాదేశ్‌తో సంబంధాల విషయంలో నెలకొన్న దౌత్యపరమైన గందరగోళ పరిస్థితులే అందుకొక తాజా నిదర్శనం.

బంగ్లాదేశ్ మాజీ ప్రధాని ఖలీదా జియాకు నివాళులర్పించేందుకు జైశంకర్ 2025 డిసెంబర్ 31న ఢాకా వెళ్లారు. ఖలీదా మృతిపట్ల సంతాపం తెలుపుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాసిన ఒక వ్యక్తిగత లేఖను ఆమె కుమారుడు తారిక్ రెహమాన్‌కు జైశంకర్ అందజేశారు. బంగ్లాదేశ్ భావి ప్రధాని అని అందరూ విశ్వసిస్తున్న తారిక్ రెహమాన్‌తో జైశంకర్ కరచాలనం చూస్తే, క్షణించిన భారత్--బంగ్లాదేశ్ ద్వైపాక్షిక సంబంధాలు మెరుగుపడే సూచనలు కనిపించాయి. ఇది జరిగిన రెండు రోజులకే బంగ్లాదేశ్ స్టార్ క్రికెటర్ ముస్తాఫిజుర్ రెహమాన్‌ను తాను కాంట్రాక్ట్ తీసుకున్న క్రీడాకారుల జాబితా నుంచి తొలగించాలని ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) ఫ్రాంచైజీ కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్)ను భారత్ క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) ఆదేశించింది. ఆ ప్రైవేట్ ఫ్రాంచైజీ మరో ఆలోచన చేయకుండా ఆ ఆదేశాన్ని శిరసావహించింది. దీనిపై బంగ్లాదేశ్ ప్రభుత్వం తీవ్రంగా ప్రతిస్పందించింది. ముస్తాఫిజుర్ రెహమాన్ తొలగింపునకు నిరసనగా తాము టీ 20 మ్యాచ్‌లు భారత్‌లో ఆడబోమని బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డ్ ప్రకటించింది.

సహజంగానే ఒక ప్రశ్న అనివార్యమవుతోంది: కేవలం 48 గంటల వ్యవధిలో--అత్యున్నత స్థాయి దౌత్య సమావేశం, ఒక క్రికెటర్‌ను లక్ష్యంగా చేసుకున్న ఒక నిష్కారణ నిర్ణయం తీసుకోవడానికి మధ్య ఏమి జరిగింది? బంగ్లాదేశ్ ఆగ్రహపూరిత ప్రతిస్పందనను ప్రేరేపించింది ఏమిటి? చోటుచేసుకున్న మార్పుకు కారణమేమిటి? అంటే, హిందూత్వ తీవ్రవాదులు బంగ్లాదేశ్‌కు వ్యతిరేకంగా ప్రారంభించిన ప్రచారోద్యమమేనని చెప్పక తప్పదు. బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసనగా ఢాకాలో ఎటువంటి రాజీ లేకుండా కఠిన వైఖరితో వ్యవహరించాలని మోదీ ప్రభుత్వాన్ని ఈ హిందూత్వ శక్తులు గట్టిగా డిమాండ్ చేశాయి. కేకేఆర్‌పై ఉత్తరప్రదేశ్‌కు చెందిన బీజేపీ శాసనసభ్యుడు సంగీత్ సోమ్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ప్రత్యేకించి దాని యజమాని, బాలీవుడ్ సూపర్‌స్టార్ షారుఖ్ ఖాన్‌ను తీవ్రంగా తప్పుపట్టారు. ముస్తాఫిజుర్ రెహమాన్‌తో కాంట్రాక్టు కుదుర్చుకున్న షారుఖ్ ఖాన్‌ను 'దేశ ద్రోహి' అని సంగీత్ సోమ్ ఆరోపించారు. అయితే కేకేఆర్‌కు షారుఖ్ ఖాన్ ఒక్కడే యజమాని కాదని, ఇంకా ఇద్దరు యజమానులున్నారని, వారు బాలీవుడ్ నటి జూహీ చావ్లా, ఆమె భర్త జై మెహతా అనే విషయాన్ని సంగీత్ సోమ్ తెలివిగా విస్మరించారు. మీ పేరులో ఖాన్ అని ఉంటే చాలు హిందూత్వ తీవ్రవాదుల కోపావేశాలకు మీరు తప్పక లక్ష్యమవుతారు సుమా!

సాధారణ సమయాల్లో వివేచనాయుతమైన ప్రభుత్వం హిందూత్వ తీవ్రవాదుల వీరాలాపాలను విస్మరించి ఉండేది. అయితే 'న్యూ' ఇండియాలో ఈ అప్రధాన హిందూత్వ శక్తులే 'ప్రధాన స్రవంతి'గా భాసిల్లుతున్నాయి! విషపూరిత మతతత్వ రాజకీయాలకు వత్తాసునిస్తున్న ప్రభుత్వం, తనకు సంపూర్ణ మద్దతుదారులు అయిన సామాజిక మాధ్యమాలలో చెలరేగిపోయే సంఘ్ పరివార్ శ్రేణుల డిమాండ్లను విస్మరించలేదు. మరి ఈ సామాజిక మాధ్యమాలలో వ్యక్తమవుతున్న ఆగ్రహావేశాలు విదేశాంగ విధాన నిర్ణయాలను ప్రభావితం చేయడం ఒక అవాంఛనీయ పరిణామం. అది చాలా ప్రమాదకరమైనది. విదేశాంగ విధానానికి ప్రధాన బాధ్యులలో ఒకరైన విదేశాంగ మంత్రి స్వయంగా ఢాకా వెళ్లి బాధ్యతాయుత నాయకులు, అధికారులతో చర్చలు జరపడాన్ని పరిగణనలోకి తీసుకోవల్సిన విషయం కాదన్నట్టుగా బీజేపీ మద్దతుదారులు వ్యవహరించడాన్ని ఎలా అర్థం చేసుకోవాలి? రాజకీయ ప్రయోజనాల కోసం, మొరటు రాజకీయాలతో సంబంధంలేని ఒక క్రికెటర్‌తో సహా బంగ్లాదేశీయుల పట్ల వ్యతిరేకతను రెచ్చగొట్టడం సరైన విషయమేనా?

రాజకీయాల నుంచి క్రీడా రంగాన్ని వేరు చేయాలి. నిజమే. ఇదొక సర్వసాధారణమైన వాదన. అయితే భారత ఉపఖండంలో క్రీడలు, మరీ ముఖ్యంగా క్రికెట్ భారతీయ 'సాఫ్ట్ పవర్' (ఒక దేశ సంస్కృతి, రాజకీయాల, విదేశాంగ విధాన ప్రభావశీలత)కు స్పష్టమైన నిదర్శనంగా ఉన్నప్పుడు రాజకీయాల నుంచి క్రీడలను వేరు చేయడం అంత సులువు కాదు. ప్రపంచ క్రికెట్ వ్యవహారాలను, బీసీసీఐని నిర్దేశిస్తున్నది--అంతర్జాతీయ క్రికెట్ మండలి చైర్మన్‌గా ఉన్న జై షా (కేంద్ర హోం మంత్రి అమిత్ షా కుమారుడు). క్రికెట్ జగత్తులో ఇప్పుడు ఆయనే మహా శక్తిమంతమైన వ్యక్తి. ఆసియా కప్ మ్యాచ్ ముగిసిన అనంతరం పాకిస్థానీ క్రికెటర్లతో కరచాలనం చేసేందుకు భారతీయ క్రికెటర్లు నిరాకరించడమైనా, బంగ్లాదేశ్ స్టార్ క్రికెటర్ కాంట్రాక్టు రద్దు చేయడమైనా భారతీయ క్రికెట్ అధిపతుల మాటే తుదిమాట అన్నది స్పష్టమయింది. క్రికెట్ ప్రపంచంలో తనకు లభించిన 'సూపర్ పవర్' హోదాను భారత్ దుర్వినియోగం చేస్తోందని చెప్పి తీరాలి. భారత ప్రభుత్వానికి నాయకత్వం వహిస్తున్న రాజకీయ పార్టీ అలా వ్యవహరించడం గర్హనీయం. ముస్తాఫిజుర్ రెహమాన్‌ను తొలగించాలన్న నిర్ణయం, ఐపీఎల్ బాధ్యులతో సంప్రదించిన తరువాత తీసుకున్నది కాదు. రాజకీయ నాయకత్వం తమకు జారీ చేసిన ఆదేశాన్ని ఎటువంటి ఆలోచన లేకుండా వెన్వెంటనే తీసుకున్నది అనడంలో సందేహం లేదు.

ఇది, మళ్లీ మనలను అసలు ప్రశ్న వద్దకు తీసుకువస్తుంది: భారత విదేశాంగ విధానాన్ని నిర్ణయిస్తున్నది ఎవరు? అనుభవజ్ఞులైన దౌత్య అధికారులా? కేంద్ర హోం మంత్రి, బీజేపీ సంఘ్ పరివార్ శ్రేణులా? కెరీర్ దౌత్యవేత్తలు తమ విధుల నిర్వహణలో తరచూ క్లిష్ట పరిస్థితుల నెదుర్కోవడం కద్దు. అయితే ఓర్పు, నేర్పుతో వారు ఆ అననుకూలతలను అధిగమించి, విస్తృత వ్యూహాత్మక లక్ష్యాల పరిధిలో జాతీయ ప్రయోజనాలను కాపాడతారు. దౌత్యవేత్తలకు భిన్నంగా నాయకులు, వారి మద్దతుదారులు వ్యవహరిస్తారు. రాబోయే నెలల్లో అసోం, పశ్చిమ బెంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి.

## వివేకా హత్య కేసు.. తదుపరి దర్యాప్తు అవసరముందా? లేదా?: సీబీఐని ప్రశ్నించిన సుప్రీంకోర్టు

మొదటి పేజీ తరువాయి

దిల్లీ: మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్య కేసులో తదుపరి దర్యాప్తు అవసరముందా?లేదా?అని సీబీఐని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. దర్యాప్తు అవసరముంటే ఎవరెవరిని విచారించాలో స్పష్టం చేయాలని ఆదేశించింది. ట్రయల్ కోర్టు ఉత్తర్వులపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ వివేకా కుమార్తె సునీత దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ ఎంఎం సుందరేష్ ధర్మాసనం విచారణ చేపట్టింది. ఏయే అంశాలపై తదుపరి విచారణ అవసరమో స్పష్టంగా చెప్పాలని.. ఎవరిని కస్టడీలోకి తీసుకుని విచారించాలని అనుకుంటున్నారో చెబితే దాన్ని పరిగణనలోకి తీసుకుంటామని పేర్కొంది. అనంతరం తదుపరి విచారణను వచ్చేనెల 5కి సుప్రీంకోర్టు వాయిదా వేసింది.

## భారీ నష్టాల్లో ముగిసిన సూచీలు.. ?9 లక్షల కోట్లు ఆవిరి

మొదటి పేజీ తరువాయి

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లో ముగిశాయి. ప్రపంచ వాణిజ్యంలో నెలకొన్న అనిశ్చిత పరిస్థితులు, విదేశీ మదుపర్ల అమ్మకాలు మన సూచీలపై ప్రభావం చూపాయి. ముఖ్యంగా ఐటీ స్టాక్స్ అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. సెన్సెక్స్ ఓ దశలో 1200 పాయింట్లకు పైగా నష్టపోగా.. నిఫ్టీ కూడా 25,200 దిగువకు చేరింది. తర్వాత కాస్త కోలుకున్నాయి. ఈ క్రమంలోనే సూచీలు రెండు నెలల కనిష్ఠ స్థాయికి చేరుకున్నాయి. మదుపర్ల సంపద దాదాపు ఒక్కరోజులోనే రూ.9 లక్షల కోట్లు ఆవిరైంది. బీఎస్‌ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ రూ.9.46 లక్షల కోట్లు క్షీణించి రూ.455.7 లక్షల కోట్లకు చేరింది. సెన్సెక్స్ ఉదయం 83,207.38 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 83,246.18) నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా నష్టాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 82,010.58 వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 1065.71 పాయింట్ల నష్టంతో 82,180.47 వద్ద ముగిసింది. నిఫ్టీ 353 పాయింట్ల నష్టంతో 25,232.50 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 90.97గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో ఒక్క హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ మినహా మిగిలిన స్టాక్స్ నష్టాలు చవిచూశాయి. ఎటెర్నల్, బజాజ్ ఫైనాన్స్, సన్‌ఫార్మా, ఇండిగో, ట్రెంట్ ప్రధానంగా నష్టపోయాయి.

కారణాలు ఇవీ..

ఐటీ షేర్లలో అమ్మకాలు సూచీలపై తీవ్ర ప్రభావం చూపాయి. నిఫ్టీ ఐటీ ఇండెక్స్ 2.1 శాతం మేర పతనమైంది. విప్రో 3 శాతం, ఎల్‌టీఐ మైండ్‌ట్రీ షేర్లు 7 శాతం మేర క్షీణించాయి. కేంద్రం కొత్తగా తీసుకొచ్చిన లేబర్ కోడ్‌ల కారణంగా ఆయా కంపెనీలు బలహీన త్రైమాసిక ఫలితాలను ప్రకటించాయి. దీంతో ఐటీ కంపెనీల లాభాలపై ఆందోళన వ్యక్తమవుతున్న వేళ ఐటీ స్టాక్స్ భారీ అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి.

గ్రీన్‌లాండ్ విషయంలో తనకు సహకరించకుంటే టారిఫ్‌లు విధిస్తానని యూరోపియన్ యూనియన్ దేశాలను అమెరికా అధ్యక్షుడు ట్రంప్ బెదిరింపులకు దిగుతున్నారు. దీంతో మళ్లీ టారిఫ్ వార్ భయాలు మార్కెట్లలో మొదలయ్యాయి. ఈ ప్రభావం మన మార్కెట్లపైనా పడింది. విదేశీ మదుపర్ల వరుస అమ్మకాలు కూడా మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. ఎఫ్ఐఐలు సోమవారం కూడా రూ.3263 కోట్ల విలువైన ఈక్విటీ షేర్లను విక్రయించారు.

## సిట్ విచారణకు హాజరైన మాజీ మంత్రి హరీశ్‌రావు

మొదటి పేజీ తరువాయి

దాదాపు రెండేళ్లుగా జరుగుతున్న ఫోన్ ట్యాపింగ్ కేసు అనేక మలుపులు తిరుగుతున్న విషయం తెలిసిందే. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు రాజకీయ నాయకులు, వ్యాపారులు మొదలు జడ్జీల ఫోన్లనూ ట్యాప్ చేశారని, వాటికి సంబంధించిన ఆధారాలను ధ్వంసం చేశారన్న ఆరోపణలపై పంజాగుట్ట పోలీస్‌స్టేషన్లో 2024 మార్చిలో కేసు నమోదైంది. అనంతరం జరిగిన పరిణామాల్లో ట్యాపింగ్ వ్యవహారంలో ప్రధాన నిందితుడు, ఎస్ఐబీ ఓఎస్డీగా పనిచేసిన ప్రభాకర్‌రావు విదేశాలకు పారిపోవడంతో దర్యాప్తునకు ఆటంకం ఏర్పడింది. మిగతా నిందితులను అరెస్టు చేసినప్పటికీ ప్రభాకర్‌రావు అందుబాటులో లేకపోవడంతో చాలాకాలంపాటు దర్యాపు నిలిచిపోయింది. గత జూన్‌లో ప్రభాకర్‌రావు హైదరాబాద్ రావడంతో దర్యాప్తు ఊపందుకుంది.

## యూఏఈ ఆర్థిక మంత్రితో సీఎం చంద్రబాబు భేటీ

దావోస్: స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సుకు వెళ్లిన ఏపీ సీఎం




చంద్రబాబు.. యూఏఈ ఆర్థిక మంత్రి అల్ మార్రీతో భేటీ అయ్యారు. మల్టీ మోడల్ లాజిస్టిక్ పార్క్ ఏర్పాటు, ఏపీ-యూఏఈ మధ్య ఆర్థిక భాగస్వామ్య బలోపేతంపై ఇరువురు నేతలు చర్చించారు. ఈ సందర్భంగా ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్‌లో యూఏఈతో కలిసి పనిచేసేందుకు అంగీకారం కుదిరింది. యూఏఈకి చెందిన 40 సంస్థలు ఏపీలో ఏర్పాటుకు తోడ్పాటు అందిస్తామని అల్ మార్రీ పేర్కొన్నారు. ఆహార భద్రత, లాజిస్టిక్స్, పోర్ట్ ఆధారిత పరిశ్రమల్లో పెట్టుబడుల అవకాశాలపై చర్చ జరిగింది. పునరుత్పాదక శక్తి, పట్టణాభివృద్ధి, మౌలిక వసతుల రంగాల్లో పెట్టుబడుల అవకాశాలపై ఇరువురు చర్చించారు.

## 12వేల మంది పోలీసులు.. 72 గంటలు: గ్యాంగ్‌స్టర్లపై 'ఆపరేషన్ ప్రహార్'

గ్యాంగ్‌స్టర్లు, సంస్థాగత నేరముఠాలపై పంజాబ్ (ూబఅయిఖఎ ాశీశ్రీఅఎవ) ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టింది. 'ఆపరేషన్ ప్రహార్' (ూజూవతీఞఅశీఅ్రాతీఖష్ఠుతీ) పేరుతో 72 గంటల పాటు దాదాపు 12 వేలమంది సిబ్బందితో విస్తృత స్థాయి ఆపరేషన్ ప్రారంభించినట్లు పంజాబ్ డీజీపీ గౌరవ్ యాదవ్ వెల్లడించారు. దాదాపు 1,200 మంది అనుమానితులను లక్ష్యంగా చేసుకుని, 2 వేల ప్రదేశాలలో దాడులు నిర్వహిస్తున్నామని డీజీపీ వెల్లడించారు. తమ నిఘా వర్గాలు అందించిన సమాచారంతో ఈ సిండికేట్ల నెట్‌వర్క్‌లపై చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పంజాబ్‌ను పూర్తిగా నేర రహితంగా మార్చాలనే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. ఇటీవల జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆమ్‌ఆద్మీ పార్టీ (ఆప్) జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ పంజాబ్‌లో పెరుగుతోన్న గ్యాంగ్‌స్టర్ సంస్కృతిపై ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో వ్యవస్థీకృత నేరాలను నిర్మూలించాలని.. ప్రజా భద్రతకు ప్రాధాన్యమివ్వాలని రాష్ట్ర నాయకత్వాన్ని ఆదేశించారు. ఈ నేపథ్యంలో పంజాబ్ పోలీసులు 'ఆపరేషన్ ప్రహార్'ను చేపట్టారు.

## క్వాంటం ఇన్నోవేషన్ సెంటర్ నెలకొల్పండి..

మొదటి పేజీ తరువాయి

దావోస్: దావోస్ పర్యటనలో ఉన్న ఏపీ సీఎం చంద్రబాబు పలు కీలక భేటీల్లో పాల్గొంటున్నారు. ఐబీఎం ఛైర్మన్, సీఈవో అర్వింద్ కృష్ణ.. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్‌తో భేటీ అయ్యారు. అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ ఏర్పాటుపై ఐబీఎం సీఈవోతో చర్చించారు. క్వాంటం ఇన్నోవేషన్ సెంటర్ నెలకొల్పాలని చంద్రబాబు ఆయనను కోరారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలకు ఐబీఎం సీఈవో సానుకూలంగా స్పందించారు. కృత్రిమ మేధ(ఏఐ)లో భారత్‌లోని 50 లక్షల మంది యువతకు శిక్షణ ఇవ్వాలని ఐబీఎం నిర్ణయించింది. ఏపీలో 10 లక్షల మందికి శిక్షణ ఇవ్వాలని మంత్రి లోకేశ్ విజ్ఞప్తి చేశారు.
అనంతరం సీఎం చంద్రబాబుతో గూగుల్ క్లౌడ్ సీఈవో థమస్ కురియన్ భేటీ అయ్యారు. విశాఖలో గూగుల్ ఏఐ డేటా సెంటర్ నిర్మాణంపై ఇద్దరి మధ్య చర్చ జరిగింది. జాప్యం లేకుండా డేటా సెంటర్ నిర్మాణం పూర్తి చేయాలని సీఎం కోరారు.

## భారత్‌తో వాణిజ్య ఒప్పందం..

మొదటి పేజీ తరువాయి

గ్రీన్‌లాండ్ విషయంలో తమ పెద్దన్న అమెరికాతో ఐరోపా దేశాలకు విభేదాలు తలెత్తాయి. నాటో మిత్ర దేశాలని కూడా చూడకుండా ట్రంప్ సుంకాలు విధించారు. గ్రీన్‌లాండ్ విషయంలో తమకు మద్దతు తెలపని 7 దేశాలు ఫ్రాన్స్, జర్మనీ, స్వీడన్, నార్వే, ఫిన్లాండ్, నెదర్లాండ్స్, బ్రిటన్ (ఈయూ సభ్యదేశం కాదు) పై ట్రంప్ 10 శాతం అదనపు సుంకాలను ప్రకటించారు. ఇవి ఫిబ్రవరి 1 నుంచి అమల్లోకి వస్తాయని తెలిపారు. అప్పటికీ దిగిరాకపోతే జూన్ నుంచి ఆ సుంకాలను 25శాతానికి పెంచుతామని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో ఉర్సులా చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

## గత ప్రభుత్వ రీసర్వే అంతా తప్పుల తడకలే: మంత్రి అనగాని

మొదటి పేజీ తరువాయి

ఇప్పటికే మూడు దశల్లో 2,097 గ్రామాల్లో రీసర్వే పూర్తయ్యిందని.. నాలుగో దశలో 1,613 గ్రామాల్లో కొనసాగుతున్నట్లు వెల్లడించారు. రైతుల సంపూర్ణ భాగస్వామ్యంతో ఈ ప్రక్రియను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రీసర్వే కాలాన్ని 90 రోజుల నుంచి 143 రోజులకు పెంచామని చెప్పారు. గత ప్రభుత్వంలో చేపట్టిన రీసర్వే అంతా తప్పుల తడకలే అని ధ్వజమెత్తారు. ప్రజల నుంచి గత ప్రభుత్వ రీసర్వేపై 7.5 లక్షల ఫిర్యాదులు అందాయని తెలిపారు. గత ప్రభుత్వం పాస్ పుస్తకాలపై ముద్రించిన క్యూఆర్ కోడ్‌లో రియల్ టైమ్ డేటా కనపడడం లేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వ క్యూఆర్ కోడ్‌లో రియల్ టైమ్ డేటాతో పాటు నావిగేషన్ సిస్టమ్‌ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

## ఒక్కో పోస్టింగ్‌కు రూ.కోటి లంచం: బదిలీల్లో రూ.366కోట్ల కుంభకోణం

మొదటి పేజీ తరువాయి


దీనికి సంబంధించి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తాజాగా మరికొన్ని వివరాలు వెల్లడించింది. ఈ విభాగంలో సిబ్బంది బదిలీల సందర్భంగా పెద్ద ఎత్తున నగదు చేతులు మారినట్లు పేర్కొంది. ఒక్కో పోస్ట్‌కు రూ.7లక్షల నుంచి రూ.కోటి వరకు లంచాలు తీసుకున్నారంటూ తమిళనాడు ప్రభుత్వానికి లేఖ రాసింది.
340 మంది అధికారుల బదిలీలు-పోస్టింగ్‌కు సంబంధించిన వ్యవహారంలో పెద్ద ఎత్తున నగదు చేతులు మారినట్లు పేర్కొంది . ఈ లంచం డబ్బును రియల్ ఎస్టేట్, విదేశాల్లో ఆస్తుల కొనుగోలు, గోల్డ్ బులియన్‌లో పెట్టుబడుల కోసం ఉపయోగించినట్లు లేఖలో ప్రస్తావించింది. 2025 ఏప్రిల్‌లో బ్యాంకు మోసం కేసులో దర్యాప్తు సందర్భంగా ఈ అవకతవకలు బయటకువచ్చాయని వెల్లడించింది. ఈ క్రమంలో తమిళనాడు మంత్రి కె ఎన్ నెహ్రూ, ఆయనతో సంబంధం ఉన్న కొందరి పేర్లు వెలుగులోకి వచ్చాయి. లంచాలు తీసుకునే సమయంలో జరిగిన వాట్సప్ చాట్స్, కొన్ని పత్రాలు, ఫొటోలను స్వాధీనం చేసుకున్నట్లు తాజాగా రాసిన లేఖలో పేర్కొంది. మంత్రి, ఇతరులపై పోలీసులకు ఫిర్యాదు చేయాలని ఈడీ చెన్నై జోనల్ ఆఫీస్ నుంచి చీఫ్ సెక్రటరీ, డైరెక్టరేట్ ఆఫ్ విజిలెన్స్ అండ్ యాంటీ కరప్షన్ (ఙవాూజ)కు లేఖలు వెళ్లాయి. గతంలోనూ ఈ అవినీతి వ్యవహారంలో మంత్రి పేరును ప్రస్తావిస్తూ తమిళనాడు ప్రభుత్వానికి ఈడీ లేఖలు రాసింది. అయితే తనపై వచ్చిన ఆరోపణలను మంత్రి తోసిపుచ్చారు. ఈ ఆరోపణలను తాను చట్టబద్ధంగా ఎదుర్కొంటానని వెల్లడించారు.

## మూడేళ్ల క్రితమే శిక్ష పూర్తి..విడుదల చేయకపోవడంతో పాక్‌లో భారతీయుడి మృతి

మూడేళ్ల క్రితమే శిక్ష పూర్తయినా పాకిస్థాన్ జైల్లోనే మగ్గిపోయి ఓ భారతీయ మత్స్యకారుడు మృతి చెందాడు. గుజరాత్‌కు చెందిన ఓ జాలరి 2022లో చేపల వేటకు వెళ్లి.. అనుకోకుండా పాక్ జలాల్లోకి ప్రవేశించాడు. దీంతో అక్కడి అధికారులు కరాచీలోని మలీర్ జైల్లో బంధించారు. అతడి జాతీయత ధ్రువీకరణ పూర్తికావడంతోపాటు అదే ఏడాది శిక్ష కూడా ముగిసింది. అయినప్పటికీ.. విడుదల చేయలేదు.

## సిట్ విచారణ కాదు.. పిచ్చి విచారణ: కేటీఆర్

మొదటి పేజీ తరువాయి



హైదరాబాద్: ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణపై కేటీఆర్ స్పందించారు. ఇది సిట్ విచారణ కాదని.. పిచ్చి విచారణ అని వ్యాఖ్యానించారు. సిట్ విచారణకు మాజీ మంత్రి హరీశ్‌రావు హాజరైన నేపథ్యంలో తెలంగాణ భవన్‌లో మీడియాతో ఆయన మాట్లాడారు. న్యాయం కోసం హైకోర్టు నుంచి సుప్రీంకోర్టు వరకైనా వెళతామన్నారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందన్నారు. హామీలు నెరవేర్చలేక నిలదీసిన వారిపై కేసులు నమోదు చేస్తోందని విమర్శించారు. సింగరేణి టెండర్ల కుంభకోణంలో అసలు సూత్రధారి సీఎం బావమరిది సృజన్‌రెడ్డి అని కేటీఆర్ ఆరోపించారు. ఈ వ్యవహారంలో సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీశ్ రావుకు షాక్



తెలంగాణ రాజకీయాల్లో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం పెను దుమారం రేపిన సంగతి తెలిసిందే. బీఆరచవతీతీచస్ పదేళ్ల పాలనలో పలువురు రాజకీయ నాయకులు, వ్యాపారులు, జర్నలిస్టుల ఫోన్లు ట్యాప్ చేయించారని ఆరోపణలు వచ్చాయి. ఆ కేసులో తెలంగాణ స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు ప్రధాన నిందితుడు. ఈ కేసు విచారణకు ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందం విచారణ కొనసాగిస్తోంది. ప్రభాకర్ రావుతో పాటు బీఆరచవతీతీచస్ మాజీ ఎమ్మెల్యేలు జైపాల్ యాదవ్, చిరుమర్తి లింగయ్యలను సిట్ అధికారులు ఇప్పటికే విచారించారు.

ఈ క్రమంలో తాజాగా ఆ కేసులో మాజీ మంత్రి, బీఆరచవతీతీచస్ కీలక నేత హరీశ్ రావుకు సిట్ అధికారులు షాక్ ఇచ్చారు. కొద్ది సేపటి క్రితం హరీశ్ రావుకు సిట్ అధికారులు నోటీసులు జారీ చేశారు. మంగళవారం ఉదయం 11 గంటలకు జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ బుధవారం జనవరి 21, 2026లో విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీశ్ రావును విచారించేందుకు అనుమతివ్వాలని తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది.

తన ఫోన్ బుధవారం జనవరి 21, 2026ను ట్యాప్ చేయించారంటూ హరీశ్ రావుపై రియల్ ఎస్టేట్ వ్యాపారి చక్రధర్ గౌడ్ గతంలో పోలీసులకు ఫిర్యాదు చేయగా, దానిపై ఎఫ్ బుధవారం జనవరి 21, 2026ఐఆర్ కూడా నమోదైంది. ఆ ఎఫ్ బుధవారం జనవరి 21, 2026ఐఆర్ బుధవారం జనవరి 21, 2026ను సవాల్ చేస్తూ హరీశ్ రావు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. అయితే ఆ కేసును హైకోర్టు కొట్టివేసింది.

అయితే హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేసింది. హైకోర్టు తీర్పుపై జోక్యం చేసుకోబోమని సుప్రీం ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో హరీశ్ రావుకు సిట్ నోటీసులు జారీ చేయడం రాజకీయంగా ప్రాధాన్యతను సంతరించుకుంది. మరి హరీశ్ రావు విచారణకు హాజరవుతారా లేదా అన్నది ఆసక్తికరంగా మారింది.

# కేటీఆర్కు కాంగ్రెస్ ఎంపీ సవాల్!



కాంగ్రెస్ రాజ్యసభ ఎంపీ రేణుక చౌదరి.. బీఆరచవతీతీచస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్కు సవాల్ విసిరారు. వచ్చే లోక్సభ ఎన్నికల్లో ఖమ్మం నుంచి తానే బరిలో ఉంటానని తేల్చి చెప్పారు. తన గెలుపును ఆపే దమ్ము కేటీఆర్కు ఉందా బుధవారం జనవరి 21, 2026 అని సవాల్ చేశారు. మహిళల అణగదొక్కాలని ఎవరూ చూసినా..వారికి తగిన గుణపాఠం చెబుతామని వార్నింగ్ ఇచ్చారు.

## నేను కవితతో పని చేయబోతున్నట్లు వస్తున్న వార్తలు అవాస్తవం



తెలంగాణలో మరో కొత్త పొలిటికల్ పార్టీకి స్పేస్ ఉందని, రెండు సార్లు కవితను కలిసి పార్టీ ఏర్పాటు గురించి చర్చించినట్లు మీడియాకు వస్తున్న లీకులు పూర్తిగా అబద్ధం అని కొట్టి పారేసిన ప్రశాంత్ కిషోర్

# ట్యాపింగ్ కేసులో నెక్స్ట్ కేసీఆరే !



తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు ఇప్పుడు బీఆరచవతీతీచస్ అగ్రనేతలను చుట్టుముడుతోంది. ఫోన్ ట్యాపింగ్ కేసులో మొదటిసారిగా బీఆరచవతీతీచస్ కీలక నేత హరీష్ రావుకు సిట్ నోటీసులు జారీ చేయడం దర్యాప్తులో అతిపెద్ద మలుపు ఒక ప్రముఖ టీవీ ఛానల్ యజమాని ఇచ్చిన వాంగ్మూలం, అలాగే ఈ కేసులో ప్రధాన నిందితుడు ప్రభాకర్ రావు కస్టోడియల్ విచారణలో వెల్లడించిన అంశాల ఆధారంగానే ఈ నోటీసులు అందించారు. హరీష్ రావు తర్వాత కేటీఆర్, కేసీఆర్ లకు నోటీసులు అందే అవకాశాలు ఉన్నాయి.

### గతంలోనే ప్రచారం .. కాస్త ఆలస్యం !

అసెంబ్లీ సమావేశాల కంటే ముందే కేసీఆర్, కేటీఆర్, హరీష్?లకు నోటీసులు ఇస్తారని ప్రచారం జరిగినప్పటికీ, వ్యూహాత్మకంగా సిట్ ఇప్పుడు అడుగులు వేస్తోంది. తొలుత హరీష్ రావును విచారించి, ఆయన ఇచ్చే సమాచారం లేదా ఇతర నిందితుల స్టేట్ బుధవారం జనవరి 21, 2026మెంట్లను క్రోడీకరించి తదుపరి నోటీసులను కేసీఆర్, కేటీఆర్?లకు ఇచ్చే అవకాశం ఉందని సమాచారం. ఈ ట్యాపింగ్ వ్యవహారం మొత్తం అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ కనుసన్నల్లోనే జరిగిందని, ఇంటెలిజెన్స్ వర్గాలకు పైస్థాయి నుంచి స్పష్టమైన ఆదేశాలు ఉండేవని ఇప్పటికే కొందరు అధికారులు వాంగ్మూలం ఇచ్చినట్లు తెలుస్తోంది.

### సజ్జనార్ బుధవారం జనవరి 21, 2026 ను హరీష్ టార్గెట్ చేస్తోంది అందుకే బుధవారం జనవరి 21, 2026

ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణను పర్యవేక్షిస్తున్న హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ బుధవారం జనవరి 21, 2026ను లక్ష్యంగా చేసుకుని హరీష్ రావు చేస్తున్న ఆరోపణలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. కాంగ్రెస్ కండువా కప్పుకోవాలని అంటున్నారు. రోజూ వరుసగా ఆయనపై కామెంట్స్ చేస్తున్నారు. దర్యాప్తు సంస్థపై ఒత్తిడి తెచ్చేందుకు, దర్యాప్తును ప్రభావితం చేసేందుకే హరీష్ రావు ఈ విధమైన విమర్శలకు దిగుతున్నారని అనుకోవచ్చు.

### బయటపడలేని విధంగా ఆధారాల సేకరణ

సిట్ ఈసారి పక్కా సాంకేతిక ఆధారాలతో ముందుకు వెళ్తున్నట్లు కనిపిస్తోంది. ట్యాపింగ్ కోసం వాడిన ప్రైవేట్ డివైజ్ లు, ధ్వంసం చేసిన హార్డ్ డిస్క్ ల రికవరీ ప్రయత్నాలతో పాటు, ఎవరి ఆదేశాల మేరకు డేటాను సేకరించారనే దానిపై ఇప్పటికే ఒక స్పష్టతకు వచ్చినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా 2023 ఎన్నికల సమయంలో దాదాపు 4 వేలకు పైగా ఫోన్ నంబర్లను అక్రమంగా ట్యాప్ చేశారనే అంశంపై సిట్ ఫోకస్ పెట్టింది. కనీస ఆధారాలు లభిస్తే.. బీఆరచవతీతీచస్ అగ్రనేతలకు అరెస్ట్ గండం పొంచి ఉందనే వాదనలు వినిపిస్తున్నాయి. హరీష్ రావు విచారణ అనంతరం వెలువడే అంశాలు తెలంగాణ రాజకీయాల్లో పెను మార్పులకు దారితీసేలా ఉన్నాయి.

# కరూర్ తొక్కిసలాట.. నిందితుడిగా విజయ్ పేరు బుధవారం జనవరి 21, 2026



కరూర్ తొక్కిసలాట ఘటనకు సంబంధించి జదీ× విచారణకు నిన్న రెండోసారి విజయ్ హాజరైన విషయం తెలిసిందే. త్వరలో ఆయన్ను నిందితుడిగా చేర్చనున్నట్లు తెలుస్తోంది. ఏడీజీపీ, మరో పోలీసు అధికారిపైనా అభియోగాలు మోపే అవకాశం ఉందని సమాచారం. ఫిబ్రవరి రెండో వారంలో CBI ఛార్జ్ షీట్ దాఖలు చేయనుందని, అందులో విజయ్ పేరు ఉండొచ్చని అధికార వర్గాలు చెబుతున్నాయి. గతేడాది సెప్టెంబర్లో జరిగిన తొక్కిసలాటలో 40 మందికి పైగా చనిపోయారు.

# కలిసి చదువుకోవడమే కాదు" కష్టాల్లో ఉన్నప్పుడు ఆదుకుంటాం

– తోటి స్నేహితురాలికి భరోసా ఇచ్చిన పూర్వ విద్యార్థులు..

**భారతీయ వెలుగు ప్రతినిధి జనవరి 20 మైలార్ దేవ్ పల్లి:**



కలిసి చదువుకోవడమే కాదు" కష్టాల్లో ఉన్నప్పుడు ఆదుకుంటాం అని, తోటి స్నేహితురాలికి ఆపద ఉందని తెలుసుకొని ఆర్థిక సాయం అందజేశారు 2000–2001 పదవ తరగతి బ్యాచ్ జెడ్ పి హెచ్ ఎస్ మైలార్ దేవ్ పల్లి గతంలో మైలార్ దేవ్ పల్లి జెడ్ పి హెచ్ ఎస్ స్కూల్లో కలిసి చదువుకున్న తోటి విద్యార్థిని, నేడు కష్టాల్లో ఉందని తెలుసుకొని మిత్రులు అందరు కలిసి ఆర్థిక సహాయం అందజేశారు. 2000– 2001 బ్యాచ్ పదవ తరగతి చదువుకున్న విద్యార్థిని విద్యార్థులు 25 సంవత్సరాల తర్వాత కలిసి సిల్వర్ జూబ్లీ కార్యక్రమం నిర్వహించారు. ఎవరికి ఎలాంటి ఆపద వచ్చినా అందరం కలిసి సహాయం చేసుకోవాలి, ఒకరికొకరు అని తీర్మానించుకున్నారు. తమతోపాటు చిన్నప్పుడు చదువుకున్న ఒకరికి ఆపద ఉందని చెప్పగానే అందరూ కలిసి ఆర్థిక సహాయం (86,000) చేశారు.

# ప్రతి ఇంటి నుండి చెత్త సేకరించాలి

**– అడిషనల్ కమిషనర్ శ్రీజన**
**– రోడ్లపై చెత్త ఎక్కడ కనిపించకూడదు**




**భారతీయ వెలుగు ప్రతినిధి శేరిలింగంపల్లి**
శేరిలింగంపలి జోన్ సమావేశం హల్ లో అడిషనల్ కమిషనర్ శ్రీజన అధ్యక్షతన జరిగింది.
ముఖ్యంగా ఇంటి ఇంటి చెత్త సేకరణలో భాగంగా ప్రతి ఇంటి నుంచి నేరుగా చెత్త తీసుకునే కార్యక్రమాన్ని ఇంకా విజయవంతం చేయాలని నిర్ణయించారు. అదేవిధంగా కమర్షియల్ ఎస్టాబ్లిష్మెంట్ లో భాగంగా ప్రతి షాపు యజమాని ఆటో డ్రైవర్ కు చెత్త ఇచ్చే విధంగా చేయాలని లేనిచో పెనాల్టీ విధించాలి అని నిర్ణయించారు , అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహించాలని సూచించారు.
ఇందుకు క్షేత్రస్థాయిలో చేపట్టే పారిశుద్ధ్య చర్యలే అత్యంత ప్రధానమన్నారు. శేరిలింగంపల్లి జోన్ బుధవారం జనవరి 21, 2026 పరిధిలో ప్రధానంగా పరిశుభ్రత చర్యలను ఏలా చేయాలో సూచించారు. ఈ సందర్భంగా శ్రీజన మాట్లాడుతూ ఐటీ పరిశ్రమలకు శేరిలింగంపల్లి జోన్ బుధవారం జనవరి 21, 2026 వేదికగా ఉన్నందున ఆ స్థాయిలోనే రహదారుల నిర్వహణ జరగాలని, క్షేత్రస్థాయి సిబ్బంది చేపట్టే చర్యలే ఇందుకు ప్రధానమన్నారు. స్వీపింగ్? అనంతరం వెంటనే చెత్త కుప్పలు తొలగించాలని, ఫ్లై ఓవర్?లపై మట్టి ఇసుక ఇతర వ్యర్థాలు లేకుండా పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. డీసీ స్థాయి నుంచి కింది స్థాయి వరకు అధికారులు క్షేత్రస్థాయిలో పారిశుద్ధ్య పనులను పకడ్బందీగా పర్యవేక్షించాలని, లోటు పాట్లను సవరించుకుంటూ చక్కని పరిసరాలు నెలకొనేలా చూడాలన్నారు.
ప్రతి షాపు కమర్షియల్ ఏరియా దుకాణాలలో డస్ట్ బిన్ ఏర్పాటు చేయాలి లేనిచో పెనాల్టీ పడుతుంది అని ప్రతి దుకాణం కి తెలియచేయమని చెప్పారు,
ఈ మీటింగ్ లో మూడు జోన్స్ కి సంబధించిన జోనల్ కమిషనర్ హేమంత్ శేరిలింగంపలీ జోన్, అపూర్వ చౌహాన్ కూకట్పల్లి జోన్, సందీప్ కుమార్ ఐఏఎస్ కుత్బుల్లాపూర్ జోన్ మరియు అని జోన్స్ కి సంబంధించిన ఆల్ డిప్యూటీ కమిషనరులు, ఆల్ డి ఈ, రాంకీ సిబంది ఉన్నారు.

# సుశీ ప్రాజెక్ట్స్ బొగ్గు గని కాంట్రాక్టు టెండరు అనుమతి రద్దు




కోమటిరెడ్డి కుటుంబానికి ఎదురుదెబ్బ ఛత్తీస్ గఢ్ – కోర్బా జిల్లా కుసుముందా ప్రాంతంలో 1,460 రోజుల పాటు ఉపరితల బొగ్గు గని తవ్వకాలు చేపట్టడానికి సుశీ హైటెక్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ బుధవారం జనవరి 21, 2026కు అనుమతినిచ్చిన ఎసచవతీతీచసీఎల్ గత సెప్టెంబరు 22న టెండర్ అనుమతి ఉత్తర్వులు జారీ చేసినా, ఫిక్స్ డిపాజిట్ రూ.18.99 కోట్లు, అదనపు పీఎసచవతీతీచ కింద మరో రూ.108.83 కోట్లను చెల్లించని సుశీ ప్రాజెక్ట్స్ అలాగే పనులు కూడా మొదలు పెట్టకపోవడంతో టెండర్ అనుమతి లేఖను రద్దు చేయాలని నిర్ణయించిన సౌత్ ఈస్టర్న్ కోల్ ఫీల్డ్స్ లిమిటెడ్ (ఎసచవతీతీచసీఎల్) అలాగే సుశీ ప్రాజెక్ట్స్ ఎర్నెస్ట్ డిపాజిట్ కింద చెల్లించిన రూ.50 లక్షలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపిన ఎసచవతీతీచసీఎల్ అలాగే నిబంధనల ప్రకారం సుశీ కంపెనీపై ఎలాంటి పనులు జరపకుండా ఏడాది పాటు నిషేధించే హక్కు తమకు ఉందని.. సుశీ కంపెనీపై చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి తమకు అధికారముందని స్పష్టం చేసిన ఎసచవతీతీచసీఎల్

# ఆఫీజ్ పెట్, మసీదు బండ రోడ్డు ట్రాఫిక్ తో ఇబ్బంది...!







– వివిధ కాలనీల ప్రజలు ఎమ్మెల్యే గాంధీకి వినతి..

**భారతీయ వెలుగు శేరి లింగంపల్లి ప్రతినిధి**
నిత్యం రహదారి గుండా వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి ప్రతిరోజు ఉద్యోగాలకు, ప్రభుత్వ కార్యాలయాలకు ఈ దారి వెళ్లేందుకు సులువుగా ఉంటుంది. నిత్యం వివిధ సాఫ్టేవేర్ కంపెనీలలో పనిచేసేందుకు వేలాదిమంది ఈ రోడ్డుపైనే ప్రయాణం కొనసాగిస్తున్నారు. దీనివల్ల ట్రాఫిక్ సమస్య విపరీతంగా పెరిగిపోయింది. రైల్వే అండర్ బ్రిడ్జి వెడల్పుగా చేయాలని, ఫ్లై ఓవర్ నిర్మించాలని స్థానికులు ధాత్రినాథ్ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం కదా మంగళవారం ఎమ్మెల్యే నివాసానికి వెళ్లి వినతి పత్రం అందజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి రైల్వే శాఖ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని తెలిపారు

హఫీజ్ పేట్ డివిజన్ లోని మసీదుబండ రోడ్డులోని అండర్ పాస్ వద్ద స్థానిక కాలనీవాసులందరు ప్రతిరోజు ఉదయం ఒక గంట సాయంత్రం ఒక గంటసేపు ట్రాఫిక్ లో చిక్కుకొని చాలా ఇబ్బందులు పడుతున్నారు.. అయితే ఈ సమస్య సత్వర పరిష్కారానికి పూనుకొని దాదాపు 15 కాలనీల అసోసియేషన్ సభ్యులు ఒక జేఏసీ గా ఏర్పడి శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే, పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ని కలిసి పై సమస్యను వారి దృష్టికి తీసుకురావడం జరిగింది. ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ఒక ఫ్లైఓవర్ కానీ లేదా మరొక అండర్ పాస్ కానీ నిర్మించే విధంగా చర్యలు తీసుకోవలసిందిగా అసోసియేషన్ సభ్యులు కోరడం జరిగింది. దానికి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ సానుకూలంగా స్పందించి, అది రైల్వే డిపార్ట్మెంట్ ఎస్ సి ఆర్ కు సంబంధించిన అంశం ఐనందున ఈ సమస్య పరిష్కారానికి కొంత సమయం పడుతుంది, కావున ప్రత్యామ్నాయంగా ఏ విధమైన చర్యలు తీసుకోగలమో



అనేది రెండు రోజుల్లో తానే అక్కడికి స్వయంగా వచ్చి, సంబంధిత అధికారులను అక్కడికి పిలిపించి, సమస్య పరిష్కారానికి తాత్కాలిక పరిష్కార మార్గాలు ఏవైనా ఉంటే వెంటనే అమలు చేసే విధంగా మరియు శాశ్వత పరిష్కారానికి కూడా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే గాంధీ హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి వినాయకనగర్ కాలనీ ప్రెసిడెంట్ కనికిరెడ్డి, శారదానగర్ ప్రెసిడెంట్ త్రినాథ్ , సెక్రటరీ రంగారావు , ప్రకాష్ నగర్ నుండి వెంకటరెడ్డి , వైశాలినగర్ నుండి శాస్త్రి , శ్రీకాంత్ మరియు హాలీవుడ్ కాలనీ, పాపిరెడ్డి కాలనీ, శిల్పా ఎంక్లేవ్, ఉషోదయ ఎంక్లేవ్ కాలనీ ప్రతినిధులు పాల్గొన్నారు....

# నితిన్ నబిన్ కు ఎమ్మెల్యే నల్లమిల్లి శుభాకాంక్షలు

**భారతీయ వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(సత్తి వెంకటరెడ్డి,అనపర్తి):**



బిజెపి జాతీయ అధ్యక్షునిగా నియమితులైన నితిన్ నబిన్ కి అనపర్తి బిజెపి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. బీహార్ రాష్ట్రానికి చెందిన నితిన్ నబిన్ బీహార్ మంత్రిగా పలు శాఖల బాధ్యతలు నిర్వర్తించారని అత్యంత చిన్న వయసులోనే బిజెపి జాతీయ అధ్యక్షునిగా నియమితులు కావడం జరిగిందని ఎమ్మెల్యే నల్లమిల్లి తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ నరేంద్ర మోడీ నేతృత్వంలో దేశం సురక్షిత స్థానానికి చేరిందని అన్నారు. నితిన్ నబీన్ నేతృత్వంలో బిజెపి మరిన్ని సత్ ఫలితాలు సాధిస్తుందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆకాంక్షించారు.

# 24న "జాగో భాగ్యనగర్.. చలో బాలాపూర్"

**భారతీయ వెలుగు, హైదరాబాద్ ,జనవరి 20:**



జనవరి 24వ తేదీన నిర్వహిస్తున్న "జాగో భాగ్యనగర్.. చలో బాలాపూర్" కార్యక్రమంలో ప్రతి ఒక్క హిందువు పాల్గొని విజయవంతం చేసి హిందువుల ఐక్యత ను చాటాలని మహేశ్వరం నియోజకవర్గం బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే, బిజెపి పార్టీ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ పిలుపునిచ్చారు. జల్ పల్లి డివిజన్ శ్రీరామ కాలనీ లోని బిజెపి పార్టీ మాజీ ఎంపీటీసీ కపిల్ గౌడ్ నివాసంలో మంగళవారం శ్రీరాములు యాదవ్ మాట్లాడుతూ.. ఇతర దేశస్తులు అక్రమంగా చొరబడి బాలాపూర్ ప్రాంతంలో వేల మంది నివసిస్తున్నారని పేర్కొన్నారు. చొరబాటుదారులని తరిమికొట్టి మన ప్రాంతాన్ని సంరక్షించుకోవాలని అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా హిందూ దేవాలయ పై జరుగుతున్న దాడులను ఖండిస్తూ మన ప్రాంతాలని మనం రక్షించుకోవాలని అన్నారు. జనవరి 24న జరుగు కార్యక్రమం "జాగో భాగ్యనగర్ చలో బాలాపూర్" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అందెల శ్రీరాములు కోరారు. కార్యక్రమంలో శ్రీరామ కాలనీ బిజెపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# 72 గంటల్లో లొంగిపోండి.. ఇరాన్ హెచ్చరికలు

**నిరసనకారులకు ఇరాన్ అల్టిమేటం జారీ చేసింది.**



72 గంటల్లోగా లొంగిపోవాలని, లేదంటే కఠిన శిక్షలు ఎదుర్కోవాల్సి ఉంటుందని నేషనల్ పోలీస్ చీఫ్ అహ్మద్ రెజా హెచ్చరించారు. అల్లర్లలో పాల్గొన్న యువకులను శత్రు సైనికులుగా కాకుండా మోసపోయిన వారిగా పరిగణిస్తామని చెప్పారు. గడువులోగా సరెండర్ అయితే వారిపై దయతో వ్యవహరిస్తామని హామీ ఇచ్చారు. 2 వారాలుగా ఇరాన్లో జరుగుతున్న నిరసనల్లో వేలాది మంది చనిపోయిన విషయం తెలిసిందే.

## బిజెపి జాతీయ అధ్యక్షులు నితిన్ నబీన్ నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం... బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు...



**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

బిజెపి జాతీయ అధ్యక్షులు నితిన్ నబీన్ నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం కానుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పేర్కొన్నారు. సాధారణ కార్యకర్త నుంచి అగ్ర నాయకత్వ స్థాయికి ఎదిగి, పార్టీ బలోపేతానికి నిరంతరం అంకితభావంతో సేవలందిస్తున్న దృఢసంకల్ప నాయకుడు నితిన్ నబీనని కొనియాడారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మార్గదర్శకత్వంలో, పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేస్తూ,యువతను రాజకీయాల్లోకి ప్రోత్సహిస్తూ, ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఆదర్శ నాయకుడు నితిన్ నబీన్ అని పేర్కొన్నారు. వారి నాయకత్వంలో బీజేపీ మరింత విజయాలు సాధించాలని, దేశసేవలో వారి సేవలు మరింత విస్తరించాలని హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని వడ్డేపల్లి రాజేశ్వరరావు పేర్కొన్నారు.

## భారతీయ పాఠశాలల్లో భగవద్గీత బోధన....!





**భారతీయ వెలుగు న్యూఢిల్లీ ప్రతినిధి**

భారతదేశంలోని పాఠశాలలో భగవద్గీత పాటవాలను నేర్పించే విధంగా కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకునే విధంగా అడుగులు వేస్తుంది దేశంలోని అనేక పాఠశాలల్లో 6 నుండి 12వ తరగతి విద్యార్థులకు భగవద్గీతలోని ముఖ్యమైన విషయాలను పరిచయం చేస్తున్నారు. విద్యార్థులలో నైతిక విలువలు, క్రమశిక్షణ మన దేశ సంస్కృతి పట్ల గౌరవాన్ని పెంచడమే దీని ముఖ్య ఉద్దేశ్యం.

ఈ విధానం రాష్ట్రాలను బట్టి మారుతూ ఉంటుంది---కొన్ని పాఠశాలల్లో దీనిని భాష లేదా నైతిక విలువలు పాఠ్యాంశాల్లో చేర్చగా, మరికొన్ని చోట్ల ఉదయం అసెంబ్లీలో ఎంపిక చేసిన శ్లోకాలను నేర్పిస్తున్నారు.

ఇది కేవలం మతపరమైన బోధనగా కాకుండా, గీతలో దాగి ఉన్న జీవన సూత్రాలు, కర్తవ్యం , దయ , ఆత్మవిశ్వాసం , వంటి గొప్ప గుణాలను విద్యార్థులకు అలవర్చడమే అసలైన లక్ష్యం.ఆధునిక చదువులతో పాటు మన ప్రాచీన విజ్ఞానాన్ని అందించడం వల్ల పిల్లలు బాధ్యతగల పౌరులుగా ఎదుగుతారని విద్యావేత్తలు నమ్ముతున్నారు.

ఈ నిర్ణయంపై మీ అభిప్రాయం ఏమిటి బుధవారం జనవరి 21, 2026 కామెంట్ చేయండి!

## తెలంగాణ మున్సిపల్ ఎన్నికల పోటీ లో తెలంగాణ జాగృతి....

» కవిత నేతృత్వంలో అన్ని జిల్లాల్లో పోటీకి ప్రణాళికలు

**భారతియ వెలుగు హైదరాబాద్ ప్రతినిధి**



తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో కల్వకుంట్ల కవిత నేతృత్వంలోని తెలంగాణ జాగృతి పోటీకి సిద్ధమవుతోంది... ప్రజలకు నిజమైన సేవ చేయాలనే లక్ష్యంతోనే మున్సిపల్ ఎన్నికల్లో బరిలోకి దిగుతున్నామని కవిత స్పష్టం చేశారు.నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ బుధవారం తో పాటు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 20 నుంచి 30 స్థానాల్లో తెలంగాణ జాగృతి అభ్యర్థులను దింపే దిశగా వ్యూహరచన జరుగుతోంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్ బుధవారం లోని కవిత నివాసంలో ఆశావహ అభ్యర్థులతో కీలక సమావేశం నిర్వహించారు. నోటిఫికేషన్ విడుదలకాకముందే అభ్యర్థుల జాబితాను ప్రకటించే అవకాశం ఉందని సమాచారం.సొంత గడ్డపై తన రాజకీయ బలాన్నినిరూపించుకోవాలనే లక్ష్యంతో తెలంగాణ జాగృతి ముందుకు సాగుతోంది. ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ 'సింహం' గుర్తుపై పోటీ చేసే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే తెలంగాణలోని అన్ని జిల్లాల్లో జాగృతి తరఫున మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులను ఖరారు చేసినట్లు వెల్లడించారు.

ఈ సందర్భంగా కవిత కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు.


"తెలంగాణఆడపడుచులకు ఇచ్చామన్న బతుకమ్మ చీరలు ఎక్కడ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ఎన్నికల్లో ఓట్లు ఎలా అడుగుతారు బుధవారం జనవరి అని ప్రశ్నించారు.కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత హామీలతోప్రజలనుమభ్యపెడుతోందని ఆరోపించిన కవిత, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలే కాంగ్రెస్ పార్టీకి సరైన గుణపాఠం చెబుతారని ధీమా వ్యక్తం చేశారు.

# బీజేపీ జాతీయఅధ్యక్షుడిగా నితిన్ నబీన్...

- ఐదు సార్లు ఎమ్మెల్యేగా..
- నబీన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు...

**భారతీయ వెలుగు ప్రతినిధి ఢిల్లీ:**

బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా బీహార్ కు చెందిన నేత, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నితిన్ నబీన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయన పేరును 37 మంది ప్రతిపాదించారు. ఒకే ఒక్క నామినేషన్ దాఖలు కావడంతో ఆయన ఏకగ్రీ వంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. రేపు ఉదయం 11 గంటలకు పార్టీ జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్ ప్రమాన స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, హోం




మంత్రి అమిత్ షా సహా పార్టీకి చెందిన సీనియర్ నాయకులు, అతిరథ మహారథులు హాజరయారు.

**ఐదు సార్లు ఎమ్మెల్యేగా.. నితిన్ నబిన్ బీహార్ కు చెందిన నాయకుడు.**

పాట్నాలో జన్మించిన ఆయన, దివంగత బీజేపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే నబిన్ కిశోర్ ప్రసాద్ సిన్హా కుమారుడు. తండ్రి రాజకీయ వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్నారు. నితిన్ నబీన్ ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి తన సత్తా చాటారు. తన తండ్రి మరణం తర్వాత 2006లో పాట్నా వెస్ట్ నియోజకవర్గానికి జరిగిన ఉపఎన్నికలో తొలిసారిగా గెలిచి అసెంబ్లీలో అడుగుపెట్టారు. ఆ తర్వాత బంకీపూర్ నియోజకవర్గం నుంచి వరుసగా నాలుగుసార్లు 2010, 2015, 2020, 2025 ఎన్నికల్లో విజయదుంధుభి మోగించారు. ముఖ్యంగా 2020 అసెంబ్లీ ఎన్నికల్లో, నటుడు, రాజకీయ నాయకుడైన శత్రుఘ్న సిన్హా కుమారుడు లవ్ సిన్హాపై భారీ మెజార్టీతో గెలిచి జాతీయ స్థాయిలో వార్తల్లో నిలిచారు. 2025 బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో సైతం ఆయన తన సమీప ప్రత్యర్థిపై 51,000 ఓట్లకు పైగా భారీ ఆధిక్యంతో మరోసారి ఘన విజయం సాధించారు. ప్రస్తుతం ఆయన నితీశ్ కుమార్ నేతృత్వంలోని బీహార్ ప్రభుత్వంలో రోడ్డు నిర్మాణ శాఖ మంత్రిగా కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

# కూకట్పల్లిలోని లులు మాల్ కు ఫుడ్ కోర్డ్ ఆఫ్ ద ఇయర్ అవార్డు ప్రధానం...

- ఈ నెల 2 2 నుంచి మాల్లో రిపబ్లిక్ డే సేల్ ప్రారంభం...

**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

హైదరాబాద్ కూకట్పల్లిలోని లులు మాల్ మరో ప్రతిష్ఠాత్మక అవార్డు గెలుచుకుంది. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఫుడ్ కోర్డు ఆఫ్ ద ఇయర్ అవార్డు గెలుచుకుంది. హైటెక్ సిటీలోని ట్రైడెంట్ హోటల్ లో జ?రిగిన ఈ అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమంలో మాల్ రీజినల్ మేనేజర్ మహ్మద్ షరీఫ్, మాల్ మేనేజన్ ఎజిల్ అరసన్ పాల్గొని అవార్డు అందుకున్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ మాల్ హైదరాబాద్ నగర ప్రజలకు వరల్డ్ క్లాస్ ఎక్స్ పీరియెన్స్ ఇస్తుందని, అన్ని వయసుల వారు వచ్చి షాపింగ్, డైనింగ్, ఎంటర్ టైన్ మెంట్ ఎంజాయ్ చేసేందుకు కేరాఫ్ అడ్రస్




గా నిలుస్తుందని పేర్కొన్నారు. మాల్ కు ఫుడ్ కోర్ట్ ప్రత్యేక ఆకర్షణ అన్నారు. చాలా రకాల ఆహార పదార్థాలు ఇక్కడ లభిస్తాయని తెలిపారు. పరిశుభ్రతే లక్ష్యంగా కష్టమర్లు సంతృప్తి కలిగేలా సేవలు ఉన్నందుకే ఈ గుర్తింపు ల?భించింద?ని వారు పేర్కొన్నారు. ఈ అవార్డు రావటంలో కస్టమర్లు, బ్రాండ్ల పాత్ర ఎంతో ఉందని వారికి కృతజ్ఞతలు తెలిపారు.

**ఈనెల 22 నుండి 26 వరకు రిపబ్లిక్ డే సేల్**

లులు హైపర్ మార్కెట్ లో ఈ నెల 22 నుంచి 26 వరకు రిపబ్లిక్ డే సేల్ ఉంటుందని డీజీఎం విశాల్ కుమార్ తెలిపారు. లులు హైపర్ మార్కెట్, ఫ్యాషన్ స్టోర్, కనెక్ట్ (ఎల?క్ట్రానిక్స్) విభాగాల్లోని 10 వేలకు పైగా వస్తువులపై 50 శాతం వరకు డిస్కౌంట్ లభిస్తుందని పేర్కొన్నారు. సంక్రాంతి పండగ సమయంలో నిర్వహించిన లులు ఆన్ సేల్ ఉపయోగించుకోలేని వారు ఈ అవశాకాన్ని సద్వినియోగం చేసుకోవచ్చని తెలిపారు. మరోవైపు ఫ్యాషన్ స్టోర్ లో ఎండ్ ఆఫ్ సీజన్ సేల్ ఈ నెల 26 వరకు కొనసాగుతుందని బ్రాండెడ్ దుస్తులపై భారీ తగ్గింపు ఉంటుందని వివరించారు.

# ఘనంగా ఓ.బీ.సీ మోర్చ కన్వీనర్ కోడిచెర్ల వినోద్ పుట్టినరోజు వేడుకలు...

- శుభాకాంక్షలు తెలిపిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు...

**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

కూకట్ పల్లి నియోజకవర్గం ఓ.బీ.సీ మోర్చ కన్వీనర్ కోడిచెర్ల వినోద్ పుట్టినరోజు వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వినోద్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావుని వారి కార్యాలయంలో



మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు కోడిచెర్ల వినోద్ కుమార్ బుధవారం జనవరి 21, 2026ను శాలువాతో ఘనంగా సన్మానించి ఆయనకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఓ.బీ.సీ వర్గాల సంక్షేమం కోసం బిజెపి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని పార్టీ బలోపేతానికి వినోద్ కుమార్ వంటి అంకితభావంతో పనిచేసే నాయకుల సేవలు ఎంతో కీలకమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజాసేవలో మరింత చురుకుగా పాల్గొని, పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆకాంక్షించారు.కోడిచెర్ల వినోద్ కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ తన జన్మదినం సందర్భంగా ఆశీస్సులు శుభాకాంక్షలు తెలిపిన వడ్డేపల్లి రాజేశ్వరరావుకి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ పట్ల ఉన్న నిబద్ధతతో, ఓ.బీ.సీ వర్గాల హక్కులు,సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మహేందర్, దినేశ్, క్రాంతి కుమార్ తదితరులు కోడిచెర్ల వినోద్ కుమార్ బుధవారం జనవరి 21, 2026కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# అభివృద్దే లక్ష్యంగా ఖాజా నగర్ కాలనీ ప్రజా సమస్యలపై పాదయాత్ర చేసిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్...

**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

అల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని ఖాజా నగర్ కాలనీ లో నెలకొన్న పలు సమస్యల పరిష్కారానికి చేపట్టవల్సిన పలు అభివృద్ధి పనులపై డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, జి.ఎచ్.ఎమ్.సి అధికారులు, కాలనీ వాసులతో కలిసి పాదయాత్ర చేసి సమస్యలను తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఖాజా నగర్ కాలనీలో డ్రైనేజీ సీసీ రోడ్లకు సంబందించిన పెండింగ్ వర్క్స్ ఉన్నాయని, వాటిని శేరిలింగంపల్లి శాసనసభ్యులు పి.ఎ.సి చైర్మన్ అరెకపూడి గాంధీ దృష్టికి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి శాంక్షన్ చేయించి అతి త్వరలో నిర్మాణ పనులు మొదలుపెడతామని హామీ ఇచ్చారు. కొన్ని చోట్ల విద్యుత్ స్తంబాలు, విద్యుత్ లైట్లు ట్రాన్స్ఫార్మర్ చుట్టూ ఫినిసింగ్ లు నిర్మించాలని కాలనీ వాసులు తెలుపగా కార్పొరేటర్ సంబంధిత అధికారులను



అదేశించి వెంటనే విద్యుత్ కు సంబందించిన సమస్యలను పరిష్కరించాలని తెలియచేసారు. డివిజన్ సమగ్ర అభివృద్దే ధ్యేయంగా ముందుకు వెళుతున్నాం అని దశల వారిగా అభివృద్ధి పనులు చేపడుతామని కాలనీలో పెండింగ్లో ఉండి అసంపూర్తిగా మిగిలిన పనులను త్వరలోనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. కాలనీ వాసులు తన దృష్టికి తీసుకువచ్చిన రోడ్లు, డ్రైనేజీ, త్రాగు నీరు, వీధి దీపాలు, పారిశుద్యం వంటి పెండింగ్ ఉన్న సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని అన్నారు. అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తామని అన్నారు. అదేవిధంగా కాలనీ వాసులు అందరూ కలిసి కాలనీ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని, కాలనీ వాసులందరి సమిష్టి కృషి తో ఆదర్శవంతమైన కాలనీగా తీర్చిదిద్దుతామని కార్పొరేటర్ తెలియచేసారు.

ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సమ్మారెడ్డి, గోపాల్, షౌకత్ అలీ మున్నా, కైసర్, ఖాజా, సుల్తాన్, ఫిరోజ్, ఎమ్.డి గౌస్, ఎస్.కె గౌస్, మెహబూబ్, నవాజ్, అక్బర్, లింగం, సుధాకర్, సత్తయ్య, రమేష్. జి.ఎచ్.ఎమ్.సి అధికారులు ఎ.ఇ యుగంధర్ రెడ్డి, ఎస్.ఆర్.పి నాగేశ్వర నాయక్, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, ఎంటమాలజీ సూపర్వైజర్ డి.నరసింహులు, వాటర్ వర్క్స్ సూపర్వైజర్ శివ, ఎస్.ఎఫ్.ఎ వెంకటరెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యువత రాజకీయాల్లోకి రావాలి:కల్వకుంట్ల కవిత

» జర్నలిస్టులు సమాజానికి మార్గదర్శకులు
» జర్నలిస్టు వృత్తి కత్తి మీద సాము లాంటిది
» జర్నలిస్టులకు ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందించాలి

**భారతీయ వెలుగు, హైదరాబాద్,జనవరి 20:**

తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టు సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్ కీర్తి సంతోష్ రాజ్ జన్మదినం సందర్భంగా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ యువత రాజకీయాలకు రావాలని, రాజకీయాల్లోకి వచ్చే ప్రతి యువతకు తన మద్దతు ఎప్పుడు ఉంటుందని ప్రజలకు మేలు చేయాలన తపన అందరికీ ఉండదని, రాజకీయాల్లో ప్రత్యర్థులను తట్టుకొని నిలబడడం చాలా అవసరమని,,జర్నలిస్టు వృత్తి కత్తి మీద సాము లాంటిదని జర్నలిస్టు సమాజానికి మార్గదర్శకులు గా ఉండాలని, జర్నలిస్టులకు ప్రభుత్వం సంక్షేమ పథకాల



అందించాలని, వాస్తవాలను ధైర్యంగా పత్రికల్లో రాసే జర్నలిస్టులు చాలా తక్కువగా ఉంటారని, అవినీతి అక్రమాల పట్ల గలాన్ని గట్టిగా వినిపించి ప్రశ్నించే తత్వం ఒక జర్నలిస్టు లకే ఉంటుందని జర్నలిస్టు సోదరుడు కీర్తి సంతోష్ రాజ్ కు ఈ సందర్భంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రూప్ సింగ్, తెలంగాణ జాగృతి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు రామిడి వెంకట్ రెడ్డి, ప్రముఖ సంఘ సేవకులు శ్రీవాణి,రంగు శేఖర్ గౌడ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తన్నీరు హరీష్ రావు ఫోన్ ట్యాపింగ్ పింగ్ నిరసనగా కూకట్పల్లి brs శ్రేణుల నిరసన...



**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కూకట్పల్లి నియోజకవర్గం శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో brs పార్టీ మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ఫోన్ ట్రాపింగ్ అక్రమ కేసు విచారణకు నిరసన వ్యక్తం చేస్తు హరీష్ రావుకి మద్దతుగా కూకట్పల్లి నియోజకవర్గం బిఆరచవతీతీచస్ పార్టీ కో ఆర్డినేటర్ సతీష్ అరోరా ఆధ్వర్యంలో brs పార్టీ నాయకులు కార్యకర్తలు మంగళవారం నిరసన కార్యక్రమం తెలియజేశారు.

## ఘనంగా బిజెపి నేత వేణుగోపాల్ పుట్టినరోజు వేడుకలు...

**– శుభాకాంక్షలు తెలిపిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు...**



**భారతీయ వెలుగు ప్రతినిధి, కూకట్పల్లి**
బాలాజీ నగర్ డివిజన్ బీజేపీ ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ జన్మదినం సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావుని మర్యాదపూర్వకంగా వారి కార్యాలయంలో కలిసి ఆశీస్సులు తీసుకున్నారు.
ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు వేణుగోపాల్ ని శాలువాతో సన్మానించి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ కోసం నిరంతరం పనిచేస్తూ, బాలాజీ నగర్ డివిజన్?లో బీజేపీ బలోపేతానికి వేణుగోపాల్ అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని కొనియాడారు.
అనంతరం వేణుగోపాల్ జనవరి 23వ తేదీన కేపీహెచ్బీలో నిర్వహించనున్న మహానీయుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొనవలసిందిగా వడ్డేపల్లి రాజేశ్వరరావు ని ఆహ్వానించారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ భారత స్వాతంత్ర్య సంగ్రామానికి ప్రేరణనిచ్చిన మహానీయుడు. అలాంటి మహనీయుని విగ్రహావిష్కరణ కార్యక్రమం కేపీహెచ్బీ లో జరగడం గర్వకారణం అన్నారు. పార్టీ కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాజేశ్వరరావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గాలిఅనిత, నాగేశ్వర్ గుప్తా, తాండూర్ సునీత తదితరులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## కిష్టంపేట గ్రామపంచాయతీ లో సీఎం సహాయనిది చెక్కు అందజేత



**భారతీయ వెలుగు ప్రతినిధి మంచిర్యాల జిల్లా జనవరి 20**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆధ్వర్యంలో తాండూర్ మండలంలోని కిష్టంపేట గ్రామపంచాయతీలోని రేకుల భీమక్కకు ఎఎ సహాయనిది నుండి 48000 చెక్కు కిష్టంపేట సర్పంచ్ సార్ల తిరుపతి బెల్లంపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కామన్ శ్రీనివాస్ కాంగ్రెస్ కార్యకర్తలు ఓడ్నాల సత్యనారాయణ ఎడిగి సంతోష్ బియ్యాల నిఖిల్ తోట తిరుపతి చెక్కు అందజేయడం జరిగింది

## ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లపై దుష్ప్రచారాన్ని ఆపాలి

**– ఫిబ్రవరి 27 న ఢిల్లీ లో జాతీయ స్థాయి ఓసి ల మహా ధర్నా.**
**– ఓసి సామాజిక సంక్షేమ సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు.**

**భారతీయ వెలుగు –కరీంనగర్:**
అగ్రవర్ణాలలో ఆర్థికంగా వెనుకబడి ఉన్న వారు రిజర్వేషన్ల లేమి కారణంగా అటు సంక్షేమ పథకాల ఫలాలు, ఇటు రాజకీయ పదవులు పొందలేకపోతున్నారని ఓసి సామాజిక సంక్షేమ సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు అన్నారు. మంగళ వారం ఓసి ఐకాస రాష్ట్ర ఉమ్మడి జిల్లాల నాయకుల ఆధ్వర్యంలో కరీంనగర్ హోటల్ శ్రీనివాస్ కాన్ఫరెన్స్ హాల్ లో నిర్వహించిన ఓసి జేఏసీ ఉమ్మడి జిల్లా స్థాయి విస్తృత సమావేశంలో పోలాడి రామారావు మాట్లాడుతూ.. రాజకీయ రిజర్వేషన్లు లేని కారణంగా ఓసీలకు తీవ్ర అన్యాయం జరుగుతున్నదని తెలిపారు. ఇటీవలి సర్పంచ్ ఎన్నికల్లో జనరల్ స్థానాల్లో సైతం ఎదుటివారి ఆర్థిక, అంగ బలం ముందు ఓసి అభ్యర్థులు సరితూగ లేక జనరల్ స్థానాల్లో కనీసం 50శాతం సీట్లు కూడా గెలుచుకోలేక పోయారని విచారం వ్యక్తం చేశారు. ఓటుబ్యాంకు రాజకీయాలతో ఓసిలకు నేటికీ తీవ్ర అన్యాయం జరుగుతున్నదని అన్నారు. తాము ఏ వర్గాలకు వ్యతిరేకం కాదని, అన్ని వర్గాల ప్రజలకు అన్ని రంగాల్లో సమన్యాయం జరగాలన్నదే ఓసి జేఏసీ ధ్యేయమని పేర్కొన్నారు. స్థానిక ఎన్నికల్లో
ఓసిలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు.

**ఈడబ్ల్యూఎస్ పై కుట్రలు సాగనివ్వం...రాజ్యాంగ బద్ధంగా ఏర్పాటైన**
10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లపై జరుగుతున్న అసత్య ప్రచారాలు, కొందరు తమలబ్ధికోసం చేస్తున్న కుట్రలను సాగానివ్వబోమని స్పష్టం చేశారు. దీనిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపు నిచ్చారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల పటిష్ట అమలుకు ప్రత్యేక జాతీయ కమిషన్ ఏర్పాటు చేయాలని పోలాడి రామారావు

# మున్సిపల్ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి –రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని

**భారతీయ వెలుగు మంచిర్యాల జిల్లా ప్రతినిధి,జనవరి 20:**
మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని తెలిపారు. హైదరాబాద్ నుంచి మంగళవారం మున్సిపల్ శాఖ కార్యదర్శి టి.కె.శ్రీదేవి,ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు-కలెక్టర్లు,అదనపు కలెక్టర్లు,మున్సిపల్ కమిషనర్లతో మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ..మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఎన్నికలలో వినియోగించే బ్యాలెట్ బాక్సులు,సామాగ్రి,బ్యాలెట్ ప్రింటింగ్ కు అవసరమైన ఏర్పాట్లు,నామినేషన్ స్వీకరణ కేంద్రంలో ఏర్పాట్లు చేయాలని తెలిపారు. రిటర్నింగ్,సహాయ రిటర్నింగ్ అధికారులు,నోడల్ అధికారులు,జోనల్ అధికారులు, ఫ్లయింగ్, స్టాటిస్టిక్ సర్వేయలెన్స్ బృందాలు,పిఓ,ఓపిఓలకు శిక్షణ,సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్,సామాగ్రి పంపిణీ,స్వీకరణ కేంద్రాలు,కౌంటింగ్ కేంద్రం,స్ట్రాంగ్



రూమ్ లలో అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగేందుకు అవసరమైన పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. అనంతరం జిల్లా ఎన్నికల అధికారి-కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ.. మంచిర్యాల జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 60 డివిజన్లు,బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలో 34 వార్డులు,చెన్నూర్ మున్సిపల్ పరిధిలో 18 వార్డులు, క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో 22 వార్డులు,లక్షెట్టిపేట మున్సిపల్ పరిధిలో 15 వార్డులకు ఎన్నికల సంఘం నిబంధనలు ప్రకారం ఎన్నికలు నిర్వహించేందుకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఎన్నికల



నిర్వహణలో భాగంగా వెబ్ కాస్టింగ్,నోడల్ అధికారులు,జోనల్ అధికారులు,రిటర్నింగ్,సహాయ రిటర్నింగ్ అధికారులు,పిఓలు,ఓపిఓల నియామకం,శిక్షణ,ఎన్నికల సామాగ్రి పంపిణీ,స్వీకరణ కేంద్రాలు,స్ట్రాంగ్ రూమ్,కౌంటింగ్ కేంద్రాల ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని,అధికారుల సమన్వయంతో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు. ఆ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్లు,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# విధుల నిర్వహణలో నిర్లక్ష్యం చెయ్యొద్దు

**– జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్**

**భారతీయ వెలుగు :వికారాబాద్ప్రతినిధి, జనవరి:20,**
మున్సిపల్ ఎన్నికల నోడల్ అధికారులు వారికి కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహిస్తు ఎన్నికలలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండ పారదర్శకంగా సజావుగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ అన్నారు.
మంగళవారము జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్ నందు మున్సిపల్ ఎన్నికల నోడల్ అధికారులతో ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఇప్పటివరకు తీసుకున్న చర్యలు, చేపట్టబోయే చర్యలు ,ఎన్నికల పోలింగ్ వరకు తీసుకోవాల్సిన చర్యలపై కూలంకషంగా సమీక్ష నిర్వహించారు. రానున్న మున్సిపల్ ఎన్నికల దృష్ట్యా సంబంధిత నోడల్ అధికారి అవసరమైన



అన్ని మెటీరియల్స్ తో సిద్ధంగా ఉండాలన్నారు. ఎన్నికలను సీరియస్ గా తీసుకోవాలని అన్నారు, నోడల్ అధికారులు అవసరమైతే వారి కార్యాలయం నుండి, ఇతర సిబ్బందిని సహాయకులుగా నియమించుకోవాలన్నారు. ఈ సందర్భంగా బ్యాలెట్ పేపర్ల ముద్రణ, మెటీరియల్ మేనేజ్మెంట్, ఎన్నికల సిబ్బంది, జోనల్ అధికారుల నియామకం, ఎన్నికల ప్రవర్తన నియమావళికి సంబంధించి ప్రతిరోజు నివేదికలు పంపే విధంగా ఎం సి సి నోడల్ అధికారి, అభ్యర్థులు ఖరారు అయిన తర్వాత అభ్యర్థుల ఖర్చులకు సంబంధించిన వివరాలు రిపోర్టులను ఎక్స్పెండిచర్ నోడల్ అధికారి, బ్యాలెట్ పేపర్లను బ్యాలెట్ అధికారి చూడాలని, రాజకీయ ప్రకటనలకు సంబంధించి మీడియా సర్టిఫికేషన్, మానిటరింగ్ కమిటీ, సోషల్ మీడియా ద్వారా నిర్వర్తించే విధులు సంబంధిత అధికారి చూడాలన్నారు. ఎక్కడ అలసత్వానికి తావివ్వవద్దని, నోడల్ అధికారులు మరోసారి వారికి కేటాయించిన విధులను పునఃచరణ చేసుకోని ఎన్నికల నియమ, నిబంధనలను క్షుణ్ణంగా చదివి ఎక్కడ తప్పులు దొర్లకుండా విధులు నిర్వహించాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, విద్యా శాఖ అధికారి రేణుకాదేవి, నోడల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జహీరాబాద్ 31వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థిత్వానికి రేష్మా అంజూమ్ సిద్ధం

– స్వర్గీయ తహెరా బేగం సేవలకు కొనసాగింపుగా ముందడుగు...
– బి' ఫారం ఇవ్వాలని కాంగ్రెస్ నాయకత్వానికి విజ్ఞప్తి
– రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ప్రజల మద్దతు కోరిన రేష్మా అంజూమ్.

**భారతీయ వెలుగు జహీరాబాద్, జనవరి 20:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మున్సిపల్ పరిధిలో రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో 31వ వార్డు నుంచి కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు దివంగత కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు, మాజీ కౌన్సిలర్ స్వర్గీయ తహెరా బేగం కోడలు రేష్మా అంజూమ్ వెల్లడించారు. ఈ సందర్భంగా రేష్మా అంజూమ్ మాట్లాడుతూ, తన అత్తగారు స్వర్గీయ తాహెరా బేగం సుమారు 25 సంవత్సరాలకు పైగా 31వ వార్డు ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించుకుని, కౌన్సిలర్?గా



అంకితభావంతో సేవలందించారని గుర్తు చేశారు. డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, రహదారుల అభివృద్ధి, తాగునీటి సరఫరా, పేదల సంక్షేమం వంటి అనేక ప్రజా సమస్యల పరిష్కారంలో ఆమె పోషించిన పాత్ర మరువలేనిదని తెలిపారు. ప్రజల కష్టసుఖాల్లో తోడుగా నిలిచి వార్డు అభివృద్ధే లక్ష్యంగా ఆమె రాజకీయ జీవితం కొనసాగిందన్నారు. స్వర్గీయ తాహెరా బేగం మరణానంతరం ఆమె సేవలకు గుర్తింపుగా 31వ వార్డు నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తనకు అవకాశం కల్పిస్తామని జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్, మాజీ మంత్రి మరియు జహీరాబాద్ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ ఏ. చంద్రశేఖర్, రాష్ట్ర సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ ఉజ్వల్ రెడ్డి, రాష్ట్ర ఇండస్ట్రియల్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మహమ్మద్ తన్వీర్ హామీ ఇచ్చినట్లు రేష్మా అంజూమ్ తెలిపారు. ఈ క్రమంలో జహీరాబాద్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కండెం నర్సింలు కార్యాలయానికి కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లి 31వ వార్డు నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా 'బి' ఫారం మంజూరు చేయాలని కోరుతూ అప్లికేషన్ ఫారాన్ని సమర్పించినట్లు తెలిపారు. తన అత్తగారు స్వర్గీయ తాహెరా బేగం చేసిన సేవలను ఆదర్శంగా తీసుకుని, ప్రజల సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేస్తానని రేష్మా అంజూమ్ హామీ ఇచ్చారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో 31వ వార్డు ప్రజలు తమ అమూల్యమైన ఓటుతో ఆశీర్వదించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

## మాసాయిపేటగ్రామప్రజల పలు శాఖల అధికారులు ప్రజా నాయకుల సహకారంతో గ్రామాన్నిఅభివృద్ధి చేసే ప్రయత్నం చేస్తాను

**– మాసాయిపేట గ్రామ సర్పంచ్ వీరన్న గారి కృష్ణారెడ్డి**

**భారతీయ వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి జనవరి 20**
మెదక్ జిల్లా మాసాయిపేట మండల కేంద్ర గ్రామ సర్పంచ్ వీరన్న గారి కృష్ణారెడ్డి భారతీయ వెలుగు ప్రతినిధితో ఆయన మంగళవారం నాడు మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో మాసాయిపేట గ్రామ పంచాయతీ ఓటర్లు ఓటు వేసి గెలిపించారని మాసాయిపేట గ్రామాన్ని అన్ని హంగులలో అభివృద్ధి చేసే దిశగానే తన పరిపాలన సాగిస్తానని గత పరిపాలికులు గ్రామంలో చేయలేని అభివృద్ధి పనులు తానుచేసి చూపెడతానని ముఖ్యంగా మాసాయిపేట గ్రామపంచాయతీ లో సీసీ రోడ్లు మురికి కాలువలు నీటి సమస్య ఉన్న వీధులలో మినీ వాటర్ ట్యాంక్ లను నిర్మించడం జరుగుతుందని ఆయన తెలియజేశారు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయినా తర్వాత మూడవసారి అసెంబ్లీ ఎన్నికలను నిర్వహించడంతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకివస్తే తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ ఇందిరమ్మ పరిపాలన తీసుకువస్తామని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం హామీ ఇవ్వడంతో ప్రతిపక్ష



నాయకుల ప్రోత్సాహం లేకుండా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిందని ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని హామీలను నెరవేస్తున్నారని ఆయన అన్నారు 10 సంవత్సరాల బి ఆరచవతీతీచస్ పార్టీ నాయకుల పరిపాలనలో నిన్ను ఇబ్బందులను కాంగ్రెస్ పార్టీ నాయకులం ఎదుర్కొన్నామని పది సంవత్సరాలలో కేవలం కుటుంబ పరిపాలన్నీ సాగిందని ధనికులై బాగుపడ్డారని తెలంగాణ రాష్ట్ర సామాన్య ప్రజలకు ఎటువంటి న్యాయం చేయలేని గత ప్రభుత్వానికి స్వస్తి పలికిన తెలంగాణ రాష్ట్ర ప్రజలు మళ్ళీ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని ఇందిరమ్మ పరిపాలన సగాలనేఉద్దేశంతోనే తెలంగాణ రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించిన తెలంగాణ రాష్ట్ర ప్రజల మనోభావాలను కించపడకుండా కాంగ్రెస్ పరిపాలన సజవుగా పరిపాలనసాగడమే కాకుండా రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మరో మారు మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అవ్వడం ఖాయమని ఆయనతెలియజేశారు మాసాయిపేట గ్రామంలోని చిన్న మసీదు ప్రాంతంలో నీటితో వీధివాసులు ఇబ్బందులు పడుతున్నారని ఉద్దేశంతోమంగళవారం నాడు గ్రామపంచాయతీ కార్యాలయానికి మిషన్ భగీరథత ఏ ఈ ఈ రంజిత్ అధికారిని పిలిపించికొని గ్రామంలోని చిన్న మసీదు దగ్గర నీ కాకుండా పలు వీధులనునీటి సమస్య ఉన్నదని పైప్ లైన్ వేస్తే వీధి వాసులకు నీటి సౌకర్యం కలుగుతుందని వారికి తెలియజేశారు మిషన్ భగీరథ రంజిత్ మాట్లాడుతూ గ్రామంలోని నీటి సమస్య ఉన్న వీధులకు నీటి సౌకర్యాన్ని కల్పించే విధంగా తమ పై అధికారులకు తెలియజేసి గ్రామంలోని ఉన్న నీటిసమస్యను తీర్చే విధంగా తనపై ఉన్న అధికారులకు తెలియజేస్తానని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాసాయిపేట గ్రామపంచాయతీ సెక్రటరీ రాణి గ్రామ ప్రజలు వార్డు సభ్యులు పాల్గొన్నారు

## అనారోగ్యంతో ఆలయ ఉద్యోగ సంఘ నాయకుడు మృతి

**భారతీయ వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో విధులు నిర్వహిస్తూ, డిప్యూటేషన్ పై తాడ్బండ్ ఆంజనేయస్వామి దేవస్థానానికి బదిలీ అయిన పీచర రంగారావు మంగళవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన మృతి ఆలయ ఉద్యోగులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ సందర్భంగా ఆలయ ఉద్యోగులు మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ సంతాపాన్ని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కూరగాయల శ్రీనివాస్, ఉద్యోగులు శ్రావణ్ కుమార్, అశోక్ కుమార్, మధు రఘునందన్, శ్రీనివాస్ శర్మ, శ్రీకాంతాచారి, వెల్ది సంతోష్, సింహాచారి, ఒన్నారం భాస్కర్, మద్రిపల్లి లక్ష్మీనారాయణ, నూగురి నరేందర్,కొడిమ్యాల నాగరాజు, పెరుక శ్రీనివాస్, పురాణం వంశీ, పాసికంటి శ్రీనివాస్, వర్ధన్, వివేక్, తదితరులున్నారు.

# గట్టమ్మ తల్లిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న ఎంపీ డా. కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**భారతీయ వెలుగుచీఫ్ బ్యూరో, జనవరి 20**
ములుగు జిల్లా కేంద్రం సమీపంలోని గట్టమ్మ తల్లి ఆలయాన్ని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సందర్శించారు. ఈ సందర్భంగా అమ్మ వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఈవో, పూజారులు ఎంపి, ఎమ్మెల్యే గారికి ఆలయ సంప్రదాయం ప్రకారం ఘన స్వాగతం పలికారు. శాలువాతో సత్కరించి అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో చిల్పూర్ ఆలయ కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, ఇతర ప్రజా ప్రతినిధులు, స్థానిక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## "కలిసి చదువుకోవడమే కాదు" కష్టాల్లో ఉన్నప్పుడు ఆదుకుంటాం

**భారతీయ వెలుగుచీఫ్ బ్యూరో, జనవరి 20**



స్నేహితురాలికి ఆపద ఉందని తెలుసుకొని ఆర్థిక సాయం అందజేసిన తోటి స్నేహితులు మైలార్ దేవ్ పల్లి జెడ్ పి హెచ్ ఎస్ స్కూల్లో కలిసి చదువుకున్న తోటి విద్యార్థిని, నేడు కష్టాల్లో ఉందని తెలుసుకొని మిత్రులు అందరు కలిసి ఆర్థిక సహాయం అందజేశారు. 2000- 2001 బ్యాచ్ పదవ తరగతి చదువుకున్న విద్యార్థిని విద్యార్థులు 25 సంవత్సరాల తర్వాత కలిసి సిల్వర్ జూబ్లీ కార్యక్రమం నిర్వహించారు. ఎవరికి ఎలాంటి ఆపద వచ్చినా అందరం కలిసి సహాయం చేసుకోవాలి, ఒకరికొకరు అని తీర్మానించుకున్నారు. తమతోపాటు చిన్నప్పుడు చదువుకున్న ఒకరికి ఆపద ఉందని చెప్పగానే అందరూ కలిసి ఆర్థిక సహాయం (86,000) చేశారు.

## 24న "జాగో భాగ్యనగర్.. చలో బాలాపూర్"

**భారతీయ వెలుగుచీఫ్ బ్యూరో, జనవరి 20**



ఈ నెల 24వ తేదీన నిర్వహిస్తున్న "జాగో భాగ్యనగర్.. చలో బాలాపూర్" కార్యక్రమంలో ప్రతి ఒక్క హిందువు పాల్గొని విజయవంతం చేసి హిందువుల ఐక్యత ను చాటాలని మహేశ్వరం నియోజకవర్గం బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే, బిజెపి పార్టీ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ పిలుపునిచ్చారు. జల్ పల్లి డివిజన్ శ్రీరామ కాలనీ లోని బిజెపి పార్టీ మాజీ ఎంపీటీసీ కపిల్ గౌడ్ నివాసంలో మంగళవారం శ్రీరాములు యాదవ్ మాట్లాడుతూ.. ఇతర దేశస్తులు అక్రమంగా చొరబడి బాలాపూర్ ప్రాంతంలో వేల మంది నివసిస్తున్నారని పేర్కొన్నారు. చోరబాటుదారులని తరిమికొట్టి మన ప్రాంతాన్ని సంరక్షించుకోవాలని అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా హిందూ దేవాలయ పై జరుగుతున్న దాడులను ఖండిస్తూ మన ప్రాంతాలని మనం రక్షించుకోవాలని అన్నారు. జనవరి 24న జరుగు కార్యక్రమం "జాగో భాగ్యనగర్ చలో బాలాపూర్" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అందెల శ్రీరాములు కోరారు. కార్యక్రమంలో శ్రీరామ కాలనీ బిజెపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కాజీపేట తహసిల్దార్ రాజు ను కలిసిన కడిపికొండ నేతలు



**భారతీయ వెలుగుచీఫ్ బ్యూరో, జనవరి 20**
కాజీపేట మండల తహసిల్దార్గా ఇటీవల చాలమల్ల రాజు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని మంగళవారం కడిపికొండ 44 డివిజన్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సన్మానించి పూల మొక్క అందజేసి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆరచవతీతీచస్ హనుమకొండ జిల్లా సీనియర్ నాయకులు బస్కె రాజేందర్ బి. ఆరచవతీతీచస్ రైతు విభాగం 44వ డివిజన్ అధ్యక్షులు దామరుప్పల కోటేశ్వర్, గొర్రె సుధాకర్, వల్లెపు వంశి రెడ్డి, ఐదులపురం సతీష్ చారి, సాదినేని విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# పాత్రికేయుల సమస్యలపై పోరాటమే శరణ్యం

- » ప్రమాదం అంచున పత్రికా స్వేచ్ఛ
- » సమస్యలపై పోరాడే ఏకైక సంఘం టీడబ్ల్యూజేఎఫ్
- » సంఘం బలోపేతానికి సమిష్టిగా కృషి చేద్దాం
- » ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మామిడి సోమయ్య పిలుపు





**భారతీయ వెలుగుచీఫ్ బ్యూరో, జనవరి 20**
జర్నలిస్టుల హక్కుల సాధన, సమస్యల పరిష్కారానికి పోరాటం చేయాల్సిన ఆవశ్యకత ఏర్పడుతుందని, పోరాటాల ద్వారానే సమస్యలు సాధించుకోవాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య అన్నారు. రాబోయే రోజుల్లో జర్నలిస్టులకు మరిన్ని గడ్డు పరిస్థితులు ఎదురవుతాయని, అందుకు జర్నలిస్టులు అప్రమత్తమై ఫెడరేషన్ నాయకత్వంలో పోరాటం చేసేందుకు
సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. మంగళవారం హైదరాబాద్ రాంనగర్ లోని రాజ్ ఫంక్షన్ హాలులో టీడబ్ల్యూజేఎఫ్ హైదరాబాద్ జిల్లా సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మామిడి సోమయ్య మాట్లాడుతూ, జర్నలిస్టుల హక్కులు ప్రమాదపు అంచుల్లో ఉన్నాయని,పాలకులు ఏ ఒక్క సమస్యను పరిష్కరించకుండా దాటవేస్తున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రెండు సార్లు అధికారంలో కొనసాగిన గత ప్రభుత్వం జర్నలిస్టులను పూర్తిగా విస్మరించి తీరని అన్యాయం చేసిందని, ప్రస్తుత ప్రభుత్వం కూడా అదే బాటలో నడుస్తుందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లయినా జర్నలిస్టులకు కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు,హెల్త్ కార్డులు ఇవ్వలేక పోయిందని, రివ్యూ కమిటీ పేరుతో కాలయాపన చేసి చివరికి జర్నలిస్టులకు ఆందోళన కలిగించే జీవో 252 జారీ చేసిందని అన్నారు. రాబోయే ఒకటి, రెండు నెలలు జర్నలిస్టులకు కీలకమని, ఎందుకంటే అక్రెడిటేషన్ కార్డులను బాగా తగ్గిస్తారనే ప్రచారం జరుగుతోందని అన్నారు. అక్రెడిటేషన్లు తగ్గిస్తే ఊరుకునేది లేదని, రాష్ట్రవ్యాపితంగా ఆందోళన చేస్తామని అన్నారు. జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు, పెన్షన్ స్కీం, హెల్త్ కార్డులు, దాడుల నివారణకు ప్రత్యేక కమిటీలు, జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం తదితర డిమాండ్ల సాధనకై ఫెడరేషన్ ఆధ్వర్యంలో బలమైన పోరాటం చేయాలని మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. మీడియా సంస్థలు, జర్నలిస్టుల జనాభా అధికంగా ఉన్న హైదరాబాద్ జిల్లాలో ఐక్యత కొరవడిందని,
ఫెడరేషన్ ద్వారా జర్నలిస్టుల ఐక్యతను బలోపేతం చేయాలని అన్నారు. ఫెడరేషన్ రాష్ట్ర కో- కన్వీనర్లు పులిపలుపుల ఆనందం, బండి విజయ్ కుమార్, తన్నీరు శ్రీనివాస్, సీనియర్ సభ్యులు బొల్లం శ్రీనివాస్, సీహెచ్ వీరారెడ్డి తదితరులు మాట్లాడుతూ, హైదరాబాద్ లోని ఫెడరేషన్ వ్యవస్థాపక సభ్యులంతా కలిసిరావాలని, జర్నలిస్టుల సమస్యల సాధనకు రాబోయే రోజుల్లో నిర్వహించే ఉద్యమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు కె. పాండు రంగారావు, నాగరాజు, యర్రమిల్లి రామారావు, రఘురాం, హెచ్ యూజే నాయకులు వర్కాల కృష్ణ, గజ్జల వీరేశం, ఎన్ సీహెచ్ రంగయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య పలువురు నూతన జర్నలిస్టులకు ఫెడరేషన్ హైదరాబాద్ జిల్లా సభ్యత్వం ఇచ్చారు.

టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అడ్ హక్ కమిటీ ఏర్పాటు

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) హైదరాబాద్ జిల్లా సన్నాహక సమావేశంలో జిల్లా అడ్ హక్ కమిటీ ఏర్పాటైంది. కమిటీ కన్వీనర్ గా వి. రవికుమార్(బీజే టీవీ), కో- కన్వీనర్లుగా గజ్జల వీరేశం(సాక్షి), బి. గోపాల్ (ఆంధ్రజ్యోతి), వర్కాల కృష్ణయ్య (నమస్తే తెలంగాణ), కె. నర్సింగ్ రావు(సూర్య), ఆర్. వెంకటేశ్వర్లు (ఆంధ్రప్రభ), వి.శ్రీనివాస్(మనం బ్యూరో), రాజేష్ గౌడ్(వార్త), బి. శ్రీనివాస్(ప్రజాజ్యోతి), ఎం.శ్రీశైలం (వాయిస్ టుడే), ఆర్. శ్రీనివాస్ గౌడ్(సాక్షి డిజిటల్ న్యూస్), వెంకట్(యామ్స్ న్యూస్ ఇంగ్లీష్ డైలీ), సీహెచ్ బ్రహ్మం(ఏబీ న్యూస్), వేణుగోపాల్(హెచ్ డీఎస్), పి.సంతోష్(టీఆర్ 9 న్యూస్) తదితరులు అడ్ హక్ కమిటీలో ఉన్నారు.

# మేడారం సమ్మక్క--సారలమ్మ వన దేవతలను దర్శించుకున్న ఎంపీ డా. కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి





**భారతీయ వెలుగుచీఫ్ బ్యూరో, జనవరి 20**
ములుగు జిల్లా తద్వాయి మండలంలోని మేడారం శ్రీ సమ్మక్క--సారలమ్మ వనదేవతలను వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి దంపతులు అమ్మవార్లకు ఎత్తు బంగారం మొక్కు చెల్లించుకున్నారు. అనంతరం అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానంతరం ఎంపీ, ఎమ్మెల్యేకు ఆలయ పూజారులు అమ్మవార్ల తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.. మేడారం సమ్మక్క--సారలమ్మ జాతర నూతన వైభవాన్ని సంతరించుకుందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. వెయ్యి సంవత్సరాల పాటు నిలిచిపోయేలా గద్దెల ప్రాంగణాన్ని ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడే విధంగా పునర్నిర్మాణం చేయడం మహా అద్భుతంగా ఉందని కొనియాడారు. మేడారం మహా జాతరను ఇంత గొప్పగా అభివృద్ధి చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ రాష్ట్ర ప్రజల పక్షాన, ముఖ్యంగా ఆదివాసీ, గిరిజన బిడ్డల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రభత్వం రూ. 250 కోట్లతో మేడారంలో విస్తృత ఏర్పాట్లు చేపట్టిందని తెలిపారు. అడవి తల్లుల చరిత్రను చాటి చెప్పేలా, కోయ సంస్కృతికి అద్దం పట్టే విధంగా అనేక శిల్పాలు, బొమ్మలు రూపుదిద్దుకున్నాయని పేర్కొన్నారు. ఒకప్పుడు జాతర సమయంలో మాత్రమే భక్తులు వచ్చేవారని, ప్రస్తుతం ఏడాది పొడవునా భక్తులు వస్తుండటం తో శాశ్వత ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు. తాను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మంత్రిగా ఉన్న సమయంలో ఆరు పర్యాయాలు మేడారం జాతర ఏర్పాట్లను పర్యవేక్షించి, భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పించామని గుర్తు చేశారు. అయితే వాటన్నింటికన్నా మిన్నగా కాంగ్రెస్ ప్రభుత్వం మేడారం మహా జాతర అభివృద్ధి చేపట్టిందని స్పష్టం చేశారు.

మేడారం జాతరపై కేంద్ర ప్రభుత్వ వివక్ష

ఆసియాలోనే అతిపెద్ద జాతరగా పేరుగాంచిన మేడారం సమ్మక్క--సారలమ్మ జాతర పట్ల కేంద్ర ప్రభుత్వం తీవ్ర వివక్ష చూపుతోందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆరోపించారు. ఉత్తరాది ఆలయాలకు వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం, కోట్లాది మంది ప్రజలు, గిరిజనుల దక్షిణాది కుంభమేళాగా ప్రసిద్ధి చెందిన మేడారానికి మాత్రం నామ మాత్రపు నిధులు కూడా కేటాయించకపోవడం దురదృష్టకరమని అన్నారు. మేడారం జాతరకు జాతీయ పండుగ హోదా ఇవ్వాలని ఎన్నో ఏళ్లుగా కోరుతున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, ఇది గిరిజన సంస్కృతిని అవమానించడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం వివక్షను వీడి, కోట్లాది ఆదివాసీల మనోభావాలను గౌరవిస్తూ తక్షణమే నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# యువత రాజకీయాల్లోకి రావాలి:కల్వకుంట్ల కవిత

- జర్నలిస్టులు సమాజానికి మార్గదర్శకులు
- జర్నలిస్టు వృత్తి కత్తి మీద సాము లాంటిది
- జర్నలిస్టులకు ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందించాలి



**భారతీయ వెలుగుచీఫ్ బ్యూరో, జనవరి 20**
తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టు సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్ కీర్తి సంతోష్ రాజ్ జన్మదినం సందర్భంగా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. యువత రాజకీయాలకు రావాలని, రాజకీయాల్లోకి వచ్చే ప్రతి యువతకు తన మద్దతు ఎప్పుడు ఉంటుందని ప్రజలకు మేలు చేయాలన తపన అందరికీ ఉండదని, రాజకీయాల్లో ప్రత్యర్థులను తట్టుకొని నిలబడడం చాలా అవసరమని, జర్నలిస్టు వృత్తి కత్తి మీద సాము లాంటిదని జర్నలిస్టు సమాజానికి మార్గదర్శకులు గా ఉండాలని, జర్నలిస్టులకు ప్రభుత్వం సంక్షేమ పథకాల అందించాలని, వాస్తవాలను ధైర్యంగా పత్రికల్లో రాసే జర్నలిస్టులు చాలా తక్కువగా ఉంటారని, అవినీతి అక్రమాల పట్ల గలాన్ని గట్టిగా వినిపించి ప్రశ్నించే తత్వం ఒక జర్నలిస్టు లకే ఉంటుందని జర్నలిస్టు సోదరుడు కీర్తి సంతోష్ రాజ్ కు ఈ సందర్భంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రూప్ సింగ్, తెలంగాణ జాగృతి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు రామిడి వెంకట్ రెడ్డి, ప్రముఖ సంఘ సేవకులు శ్రీవాణి,రంగు శేఖర్ గౌడ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కేంద్ర ప్రాయోజిత ఆరోగ్య బీమా పథకాన్ని త్వరగా అమలు చేసేలా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలి!

**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 20**
వృద్ధుల కోసం కేంద్ర ప్రాయోజిత ఆరోగ్య బీమా పథకాన్ని అమలు చేయకపోవడంపై, ఈ పథకాన్ని త్వరగా అమలు చేయడానికి చర్యలు తీసుకునే విధంగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలని సీనియర్ సిటిజన్స్ శ్యాం ప్రసాద్, యాదా కృష్ణారావు, బయ్య సారయ్య ఒక సంయుక్త ప్రకటనలో కోరారు. దాదాపుగా వృద్ధులందరూ వివిధ ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని, చికిత్స చాలా ఖరీదైనదిగా మారిందని అందరికీ తెలిసిన విషయమే. ఈ వాస్తవాన్ని, వృద్ధుల సామాజిక, పర్యావరణ దృక్పథాన్ని దృష్టిలో ఉంచుకుని, కేంద్ర ప్రభుత్వం కుల, మత, ఆర్థిక నేపథ్యంతో సంబంధం లేకుండా వృద్ధులందరి కోసం ఒక ప్రత్యేక ఆరోగ్య ప్రయోజన పథకాన్ని ప్రారంభించిందని, కానీ మా ఆశ్చర్యానికి, ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన తర్వాత కూడా రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకం యొక్క ప్రయోజనాలను అందించడానికి సహాయక చర్యలు తీసుకోవడం లేదని వాపోయారు. అంతేకాకుండా చాలా కాలంగా ఈ కార్యక్రమం అమలులో అడ్డంకులు ఎందుకు వస్తున్నాయో తెలియడం లేదని, బహుశా రాజకీయ కారణాల వల్ల ఈ కార్యక్రమం తెలంగాణ రాష్ట్రంలో అమలు కావడం లేదా అని సందేహం వ్యక్తం చేశారు? దీని అమలు జరగకపోవడం వల్ల చాలా మంది వృద్ధులు తీవ్రంగా నష్టపోతున్నారని, ఇటీవలే కేంద్ర ప్రభుత్వం వృద్ధుల కోసం ప్రత్యేకంగా నెలవారీ పెన్షన్, ప్రయాణ రాయితీ, ఇతర సంబంధిత ప్రయోజనాల కోసం ఈ నెలలో ప్రారంభించబోయే మరో కార్యక్రమాన్ని ప్రకటించింది. రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురాకపోతే, కొత్తగా ప్రకటించిన ఈ ప్రత్యేక ప్రయోజనాలు కూడా వృద్ధులకు చేరకపోవచ్చునని, అందువల్ల, వృద్ధుల సమస్యలకు న్యాయం చేయడానికి, పైన పేర్కొన్న విజ్ఞప్తిని ప్రజా ప్రయోజన వ్యాజ్యం కింద పరిగణించవలసిందిగా కేంద్రాన్ని తన విజ్ఞప్తిలో వారు పేర్కొన్నారు.

# మహాత్మ గాంధీ వర్ధంతి వేడుకల ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టండి.

- అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలి.
- ప్రోటోకాల్ తప్పక పాటించాలి.
- అదనపు కలెక్టర్ జితేందర్ రెడ్డి.



హైదరాబాద్ జనవరి 20 భారతీయ వెలుగు

మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకల ఏర్పాట్లను పగడ్బందీగా చేపట్టాలని అదనపు కలెక్టర్ జితేందర్ రెడ్డి అధికారులను సూచించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఈనెల 30న బాబుఘాట్ లో నిర్వహించు మహాత్మా గాంధీ వర్ధంతి వేడుక సందర్భంగా చేపట్టవలసిన ఏర్పాట్లపై డిఆర్ఓ ఈ వెంకటాచారి, అడిషనల్ డీసీపీ వేణుగోపాల్ రెడ్డిల తో కలసి పాల్గొని టూరిజం, పోలీస్, రెవెన్యూ, ఆర్ అండ్ బి, విద్యుత్, జిహెచ్ఎంసి, విద్యాశాఖ, ఫైర్ , మెడికల్ , సమాచార శాఖ అధికారులతో చేపట్టవలసిన ఏర్పాట్లపై సమీక్షంచారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర గవర్నర్,ముఖ్యమంత్రి, ప్రజా ప్రతినిధులు అలాగే ఉన్నత అధికారులు పాల్గొనుచున్నందున ఏర్పాట్లు ఘనంగా ఉండాలని సూచించారు.అలాగే వేడుకల్లో ప్రోటోకాల్ తప్పక పాటించాలని, గత అనుభవాలు దృష్టిలో ఉంచుకొని ఎక్కడకూడా తప్పిదాలు జరగకుండా అధికారులు నిబద్ధతతో తమకు కేటాయించిన పనులు నిర్దేశించిన సమయానికి పూర్తి చేసి అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.అదేవిదంగా బాపు ఘాట్, ఫోటో మెమోరియల్ ఆడిటోరియం , మహాత్మా గాంధీ విగ్రహాన్ని పూలతో అలంకరించాలని, ఎప్పుడికప్పుడు అన్ని ప్రాంతాలను శుభ్రంగా ఉంచుతూ పారిశుధ్య పనులు ఎప్పటికప్పుడు చేపట్టాలని ఆదేశించారు. ముఖ్యాంగా త్రాగునీరు, నిరంతరం విద్యుత్ ఉండాలని అలాగే సౌండ్ ప్రూఫ్ జనరేటర్ అందుబాటులో ఉంచాలని సూచించారు. వేడుకలకు వచ్చే అతిధులు, ఇతరులు ఇబ్బంది పడకుండా అదిశగా ఏర్పాట్లు ఉండాలని లైన్ డిపార్ట్మెంట్ అధికారులు ముందుగా బాపు ఘాట్ కు వెళ్లి పరిశీలించాలని సూచించారు. వేడులల్లో ప్రభుత్వ పాఠశాల పిల్లలు 200 మంది పాల్గొనుచున్నందున వారికీ గైడ్ తప్పక ఉండాలని సూచించారు. ూశ్రీఘస్త్రవ వచ్చే వి ఐ పి, విద్యార్థుల గ్యాలరీలు వేరుగా ఉండాలని అన్నారు . వచ్చే అతిధితులు ఎంట్రీ, ఎగ్జిట్ గేట్స్ వద్ద ఇబ్బందులు కలగకుండా పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. ఘాట్ ప్రాంతంలో మెడికల్ శిబిరాలతో పాటు అంబులెన్సు, మొబైల్ టాయిలెట్స్ కూడ ఏర్పాటు చేయాలని, పిల్లలకు స్నాక్స్, వాటర్ బాటిల్స్ అందించాలని సూచించారు. ముఖ్యాంగా వచ్చే అతిధులకు ముందుగా తెలియజేయాలని, సర్వ మత పెద్దలకు సమాచారం ఇవ్వాలని అలాగే ఘాట్ వద్ద, ఆడిటోరియం వద్ద వి ఐ పి లకు ఇబ్బంది కలగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా సూచించారు.ఈ సమావేశంలో ఏసీబీ సయ్యద్ ఫయాజ్, టూరిజం జిఎం సూర్యనారాయణ, డిప్యూటీ ఐఓఎస్ బషీరుద్దీన్, తహసిల్దార్ అహల్య ,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మ,షాదీ ముబారక్ లబ్ధిదారులకు రూ.2.54 కోట్ల చెక్కులు పంపిణీ చేసిన మంత్రి దామోదర రాజనర్సింహ, టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి

హైదరాబాద్ జనవరి 20 భారతీయ వెలుగు

సంగారెడ్డిలోని పి.ఎస్.ఆర్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ, టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి లు సంగారెడ్డి శాసనసభ నియోజకవర్గ పరిధిలోని కంది, కొండాపూర్, సదాశివపేట, సంగారెడ్డి మండలాలకు చెందిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మ,షాదీ ముబారక్ పథకం కింద చెక్కులను మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మొత్తం రూ. 2.54 కోట్ల విలువైన చెక్కులను 254 మంది లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రజలకు సామాజిక, ఆర్థిక, విద్యా, వైద్య భద్రత కల్పించడం ప్రభుత్వ బాధ్యతని అన్నారు. ఆ దిశగా పేదల ఆరోగ్య భద్రత, వైద్య రక్షణకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు చేపడుతోందన్నారు. మహిళల ఉన్నతికి మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తూ, పిల్లలకు నైపుణ్యాలు, ప్రమాణాలతో కూడిన విద్య అందించేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తోందన్నారు.స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేయడంలో భాగంగా వడ్డీ లేని రుణాలను అందిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా బాల భరోసా కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని పేర్కొన్నారు. వయోవృద్ధుల సంరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక బాధ్యత తీసుకుని ప్రణాము కార్యక్రమం ద్వారా వృద్ధుల డే కేర్ సెంటర్లను ఏర్పాటు చేసిందని మంత్రి వివరించారు.ప్రజల ఆరోగ్య భద్రత ప్రభుత్వానిదేనని, ప్రతి పేదవాడికి నాణ్యమైన వైద్య చికిత్సలు అందించే దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఒకప్పుడు క్యాన్సర్ చికిత్స కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేదని, ప్రస్తుతం సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలోనే క్యాన్సర్ చికిత్సలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రాబోయే రోజుల్లో కంటి సంబంధిత కాట్రాక్ట్ శస్త్రచికిత్సలు సహా అన్ని ఆధునిక వైద్య సేవలను సంగారెడ్డి ఆసుపత్రిలో అందుబాటులోకి తీసుకురానున్నట్లు మంత్రి వెల్లడించారు.టి.జి.ఐ.ఐ.సి చైర్పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ, అడగకుండానే ప్రజలకు ఏం కావాలో తెలుసుకుని అందించే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ప్రజలకు అన్ని విధాల అండగా నిలుస్తోందన్నారు. ఇంటి స్థలం ఉన్నా లేకపోయినా ఎమ్మార్వోకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కొత్తగా ఎన్నికైన సర్పంచులు గ్రామాభివృద్ధికి పాటుపడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ పాండు, జిల్లా గ్రంథలయ చైర్మన్ అంజయ్య, టీ పిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత్ కిషన్, సిడిసి చైర్మెన్ రామ్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, సంగారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ రాంచందర్ నాయక్, కంది సర్పంచ్ శ్రీరామ్ ఆర్డిఓ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# "తెలంగాణ రైజింగులో భాగస్వామ్యం అవ్వండి...

- 2047 నాటికి దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి పెంచాలన్నదే మా సంకల్పం
- పారిశ్రామికాభివృద్ధికి అవకాశాలు పుష్కలం, పరిశ్రమల ఏర్పాటుకు అనుకూలం
- పెట్టుబడులు పెట్టండి... రాష్ట్రాభివృద్ధిలో పాలు పంచుకోండి
- "ఇండియా పెవిలియను ప్రారంభోత్సంలో దిగ్గజ పారిశ్రామికవేత్తలను ఆహ్వానించిన మంత్రి శ్రీధర్ బాబు




హైదరాబాద్ జనవరి20 భారతీయ వెలుగు,

"ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెసులో ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా నిలిచిన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టి "తెలంగాణ రైజింగులో భాగస్వామ్యం కావాలని దిగ్గజ పారిశ్రామికవేత్తలను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరారు. పారిశ్రామికాభివృద్ధికి అన్ని రకాలుగా అనుకూలంగా ఉన్న తెలంగాణతో కలిసి పని చేసేందుకు.... రాష్ట్రాభివృద్ధిలో పాలు పంచుకునేందుకు ముందుకు రావాలని వారిని సాదరంగా ఆహ్వానించారు. మంగళవారం వరల్డ్ ఎకనామిక్ ఫోరం(డబ్ల్యూఈఎఫ్) వార్షిక సదస్సులో భాగంగా దావోస్ లో ఏర్పాటు చేసిన "ఇండియా పెవిలియను ప్రారంభోత్సవంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.... భవిష్యత్తు కోసం ఎదురు చూడకుండా దానిని నిర్మించాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమన్నారు. 2047 నాటికి దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి చేర్చాలనే లక్ష్యన్ని నిర్దేశించుకుని.... అందుకు అనుగుణంగా దార్శనికతతో కూడిన ప్రణాళికా బద్ధమైన అడుగులు వేస్తున్నామన్నారు. తెలంగాణ ఆర్థిక వ్యవస్థను 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్లకు చేర్చేలా నిపుణులు, పారిశ్రామికవేత్తలు, ప్రజల భాగస్వామ్యంతో కాంప్రహెన్సివ్ రోడ్ మ్యాప్ ను సిద్ధం చేశామన్నారు. ఈ విజన్ డాక్యుమెంట్ లో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఊతమిచ్చే కీలక రంగాలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చామన్నారు. ఫార్మాస్యూటికల్స్, లైఫ్ సైన్సెస్, బయో టెక్నాలజీ, హెల్త్ కేర్ ఇన్నోవేషన్, ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్స్, హార్డ్ వేర్ మాన్యుఫ్యాక్చరింగ్, ఐటీ, ఐటీఈఎస్, ఏరో స్పేస్, డిఫెన్స్, టెక్స్ టైల్, అప్పారెల్ మాన్యుఫ్యాక్చరింగ్, ఫుడ్ ప్రాసెసింగ్, ఆగ్రో బేస్డ్ ఇండస్ట్రీస్, రెన్యువబుల్ ఎనర్జీ, గ్రీన్ టెక్నాలజీస్ తదితర రంగాల్లో తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అనుకూలతలు, అవకాశాలు, ఇక్కడి ఎకో సిస్టం గురించి వివరించారు. రాష్ట్రానికి కొత్త పరిశ్రమలను తీసుకొచ్చి... ఇక్కడి యువతకు ఉపాధి అవకాశాలను కల్పించేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామన్నారు. దావోస్ వేదికగా తమ ప్రభుత్వం గత రెండేళ్లలో సుమారు రూ. 2.5 లక్షల కోట్ల పెట్టుబడులను సమీకరించిందన్నారు. ఈ ఏడాది కూడా అదే స్ఫూర్తితో పారిశ్రామికాభివృద్ధికి ఉత్తమిచ్చేలా రూపొందించిన పాలసీలను వివరించి, దిగ్గజ కంపెనీలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చేలా కృషి చేస్తామన్నారు. "తెలంగాణ బ్రాండు మరింత విశ్వవ్యాప్తం అయ్యేలా లైఫ్ సైన్సెస్ పాలసీ 2.ూ, తెలంగాణ ఏఐ ఇన్నోవేషన్ హబ్(టీఏఐహెచ్) ను దావోస్ వేదికగా లాంఛనంగా ఆవిష్కరిస్తామన్నారు.

# పెద్దపల్లి బార్ అసోసియేషన్ ఆధ్వర్యం లో గణతంత్ర దినోత్సవ ఆటలపోటీలు

పెద్దపల్లి జనవరి 20 భారతీయ వెలుగు

పెద్దపల్లి బార్ అసోసియేషన్ ఆధ్వర్యం లో గణతంత్ర దినోత్సవానికి సంబందించిన ఆటలపోటీలు మంగళవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముక్య అతిధులు గా జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల, పోక్సో జడ్జి కె స్వప్న రాణి, జూనియర్ సివిల్ జడ్జి ఎన్. మంజుల పాల్గొని క్యారమ్స్ ఆడినారు . ఇట్టి కార్యక్రమములో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె. శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు టి. అజయ్ క్రాంతి సింగ్, జి. మల్లా రెడ్డి, టి. నరేష్ , రెడ్డి శంకర్ , ఆర్ . ఝూన్సీ , ఎం. శరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# భారత్ ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి తెలంగాణతో కలిసి పనిచేస్తాం : యూఏఈ




హైదరాబాద్ జనవరి 20 భారతీయ వెలుగు

భారత్ ఫ్యూచర్ సిటీని ప్రపంచ స్థాయి నగరంగా అభివృద్ధి చేసేందుకు తెలంగాణతో కలిసి పనిచేయడానికి యూఏఈ ప్రభుత్వం సిద్ధంగా ఉందని యూఏఈ ఆర్థిక, పర్యాటక శాఖ మంత్రి హెచ్.ఈ. అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మార్రీ తెలిపారు. ప్రపంచ ఆర్థిక వేదిక --2026 సదస్సులో భాగంగా దావోస్‌లో తెలంగాణ ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డితో యూఏఈ మంత్రి మంగళవారం భేటీ అయ్యారు. 'తెలంగాణ రైజింగ్ణ ప్రతినిధి బృందంతో కలిసి రాష్ట్రంలో చేపట్టే భారీ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, ముఖ్యంగా భారత్ ఫ్యూచర్ సిటీపై చర్చించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్ ను వివరించారు. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యమని చెప్పారు.భారత్ ఫ్యూచర్ సిటీ ప్రాజెక్ట్ అభివృద్ధి అవకాశాలపై సీఎం ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఇది దేశంలోనే తొలి నెట్-జీరో గ్రీన్‌ఫీల్డ్ స్మార్ట్ సిటీగా రూపుదిద్దుకోనుందని తెలిపారు. సుమారు 30 వేల ఎకరాల్లో విస్తరించే ఈ నగరంలో ఏఐ, విద్య, ఆరోగ్యం, పరిశ్రమలు, నివాస, వినోద రంగాలకు ప్రత్యేక జోన్లు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. ఈ ప్రాజెక్ట్ లో ఇప్పటికే మారుబేని, సెమ్ కార్ప్ వంటి అంతర్జాతీయ సంస్థలు భాగస్వాములుగా ఉన్నాయని, ఇటీవలే రిలయన్స్ గ్రూప్ వంతారాతో ఫ్యూచర్ సిటీలో కొత్త జూ ఏర్పాటు కోసం అవగాహన ఒప్పందం కుదిరిందని సీఎం వెల్లడించారు.

తెలంగాణతో వ్యూహాత్మక భాగస్వామ్యం ఏర్పాటుకు తమ ప్రభుత్వం ఆసక్తిగా ఉందని అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మార్రీ తెలిపారు. ప్రాజెక్ట్ వేగవంతమయ్యేందుకు రెండు ప్రభుత్వాల అధికారులతో సంయుక్త టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. యూఏఈ ఫుడ్ క్లస్టర్‌తో తెలంగాణ కలిసి పనిచేసి గ్రామీణ, వ్యవసాయ ఆధారిత ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలన్న ఆకాంక్షను వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ తరఫున ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన





సంగారెడ్డి మున్సిపాలిటీ లో రూ. 31.70 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి దామోదర రాజనర్సింహ, టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి హైదరాబాద్ జనవరి 20 భారతీయ వెలుగు సంగారెడ్డి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఆవరణలో సంగారెడ్డి మున్సిపాలిటీ లో రూ. 31.70 కోట్ల నిధులతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు మంత్రి దామోదర రాజానర్సింహా, ు+××జ చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సంగారెడ్డి పట్టణంలోని రాజీవ్ పార్క్, రాజంపేట రోడ్డు తదితర ప్రధాన అభివృద్ధి పనులకు అధికారికంగా పనులు ప్రారంభమయ్యాయి. ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా ఈ పనులు చేపట్టినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో TGIIC చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ, అభివృద్ధి పనుల్లో ఎలాంటి అలసత్వం లేకుండా మంత్రులు, అధికారులను అప్రమత్తం చేస్తూ వేగంగా పనులు పూర్తయ్యేలా తాను ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను ప్రజలు గెలిపించాలని, అప్పుడు మరిన్ని అభివృద్ధి పనులు చేయడానికి ఉత్సాహం, ఉల్లాసం మరింత పెరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలను దశలవారీగా నెరవేర్చుకుంటూ, ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరం కొనసాగించే విధంగా ముందుకు సాగుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, టీ పిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత్ కిషన్, సిడిసి చైర్మెన్ రామ్ రెడ్డి, కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ జార్జ్, నాయకులు కూన సంతోష్, కిరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# సింగరేణి కార్మికుల రక్తం, చెమట పీల్చి కాంగ్రెస్ నాయకులు కమీషన్లు దండుకుంటున్నారు

**• బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు మీడియా సమావేశం.**

హైదరాబాద్ జనవరి 20
భారతీయ వెలుగు

సింగరేణి – నైని బ్లాక్ టెండర్ల రద్దు వ్యవహారం కమీషన్లు కాంట్రాక్టుల పేరుతో కాంగ్రెస్ దోపిడీ పాలనకు నిదర్శనం.అని చెప్పారు

నైని బ్లాక్ కేసు ద్వారా కాంగ్రెస్ పాలనలో టెండర్లు అభివృద్ధి కోసం కాకుండా కేవలం కమీషన్ల కోసమే జరుగుతున్నాయన్న నిజం బయటపడింద ని

కాంగ్రెస్ పార్టీకి ప్రజల సమస్యలపై కాదు, కేవలం కమీషన్ల గురించే ఆలోచన. సింగరేణి కార్మికుల రక్తం, చెమట పీల్చి కాంగ్రెస్ నాయకులు కమీషన్లు దండుకుంటున్నారు. కాంగ్రెస్ నాయకుల సొంత మనుషులు, బంధుమిత్రులకే కోల్ బ్లాక్స్, కాంట్రాక్టులు కట్టబెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయ ని ఆరోపించారు

అదేవిధంగా, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి గారికి లేఖ రాసే నైతిక హక్కు వారికి లేదు.

సింగరేణిలో జరిగిన కుంభకోణాల్లో సగం పాపం గతంలోని బీఆర్ఎస్ ప్రభుత్వానిదైతే, మిగతా సగం పాపం ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వానిదే.అని అన్నారు

గతంలో బీఆర్ఎస్ పాలనలో కూడా సింగరేణి కాంట్రాక్టులు తమ సొంత మనుషులకే ఇచ్చిన విషయం ప్రజలకు తెలిసిందే.అని

ఒకప్పుడు సింగరేణిలో వేలాది మంది ఉద్యోగులు ఉండగా, బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యోగుల సంఖ్య 42 వేల వరకు తగ్గిపోయింది. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అది మరింతగా తగ్గి సుమారు 38 వేలకే పరిమితమైంద ని తెలిపారు

కార్మికుల రక్తం, చెమటతో లాభాల్లో నడిచిన సింగరేణిని పక్కన పెట్టి, ఈరోజు అదే సింగరేణి పేరుతో వ్యాపారం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోంద ని అన్నారు

దేశంలోనే అత్యంత లాభాల్లో ఉన్న సంస్థగా గుర్తింపు పొందిన సింగరేణిని ఈరోజు నష్టాల్లో ఉందని చెప్పడం దారుణం. వాస్తవానికి రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి రూ.50 వేల కోట్లకు పైగా బకాయిపడి ఉంద ని

నష్టాల్లో ఉందని చెబుతున్న సింగరేణి నుంచి



మెస్సీ తెలంగాణకు వచ్చిన సందర్భంలో రూ.10 కోట్ల స్పాన్సర్‌షిప్ ఎలా ఇచ్చారు? లాస్‌లో ఉన్న సంస్థతో ఇంత భారీ ఖర్చులు ఎలా పెట్టారు? దీనికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాల ని డిమాండ్ చేశారు

'సైట్ విజిట్ల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త విధానాన్ని తీసుకొచ్చి, ఆ విధానం పేరుతో అక్కడికి వెళ్లి తమకు సంబంధించిన వారికే టెండర్లు ఇవ్వాలనే కుట్రపూరిత నిర్ణయాలు తీసుకుంటోంది. ఇది పూర్తిగా ప్లాన్డ్ స్కామ్.అని

ఈరోజు సింగరేణి పరిస్థితికి, నైని బ్లాక్‌లో జరుగుతున్న అవకతవకలకు కాంగ్రెస్ పార్టీతో పాటు బీఆర్ఎస్ పార్టీ కూడా బాధ్యత వహించాల్సిందే అని తెలిపారు

నైని బ్లాక్ టెండర్లను ఎందుకు రద్దు చేశారో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారు ప్రజలకు స్పష్టత ఇవ్వాల ని

ఎందుకు ఆ కాంట్రాక్టులు ఇచ్చారు? ఎందుకు పారదర్శకత లేదు? ఎందుకు చివరికి క్యాన్సిల్ చేయాల్సి వచ్చింది? ఎవరెవరి దగ్గర నుంచి ఎవరెవరికి ఎంత ముడుపులు పుట్టాయి? ఈ అన్ని ప్రశ్నలకు ప్రజలకు సమాధానం రావాల్సిందే అని చెప్పారు

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక కార్పొరేట్ కంపెనీల విషయంలో మంత్రుల మధ్యే విభేదాలు బయటపడ్డాయి. ఒక మంత్రి, ఒక పీఏ కలిసి సిమెంట్ కంపెనీని బెదిరించిన ఘటనలు కూడా వెలుగులోకి వచ్చాయి. మరో మంత్రి "ఆ వ్యవహారంలోకి రావద్దు" అని చెప్పిన పరిస్థితులు ఉన్నాయ ని

ఇప్పుడు ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి మధ్య కూడా టెండర్లు ఎవరి మనుషులకు ఇవ్వాలి.. వారి మధ్య మా మనుషులకా, మీ మనుషులకా అన్న గొడవలు బహిర్గతమయ్యాయి. ఇది కాంగ్రెస్ పాలనలోని అసలైన పరిపాలనా పరిస్థితి.అని పేర్కొన్నారు

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పరిపాలనపై కాదు, కేవలం కమీషన్లపైనే దృష్టి పెట్టింద ని విమర్శించారు

ఈరోజు సింగరేణిలో కార్మికుల రక్తాన్ని పీలుస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే.అని

కష్టపడి సింగరేణిని ఆదుకుంటున్న కార్మికులను మరిచి, వారి శ్రమపై కమీషన్ల రాజకీయం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి నైతిక హక్కు లేద ని అన్నారు

నైని బ్లాక్ వ్యవహారంలో పాపం సగం బీఆర్ఎస్‌ది, సగం కాంగ్రెస్‌దే.అని

సింగరేణికి సంబంధించిన ఇలాంటి వ్యవహారాలు గతంలో కూడా అనేకసార్లు జరిగాయ ని

ఎవరికి టెండర్లు ఇచ్చారో, ఎవరికివ్వాలని ప్రయత్నం చేశారో.. ఇది నాయకులకు మాత్రమే కాదు, ప్రజలకు కూడా స్పష్టంగా తెలుసు.

సింగరేణి, నైని బ్లాక్, కోల్ టెండర్లలో బీఆర్ఎస్ ఒ కాంగ్రెస్ పార్టీలు చేసిన అవినీతిపై సమగ్ర దర్యాప్తు జరగాల ని అన్నారు

ఈ రోజు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పాలనను పూర్తిగా పక్కన పెట్టింది. రాష్ట్రంలో నిజంగా పాలన జరుగుతోందా, లేక మంత్రుల మధ్య ఎవరు ఎంత పంచుకుంటున్నారు, ఎవరు ఎక్కువ తీసుకున్నారు, ఎవరి కుటుంబానికి ఎంత దక్కింది అన్న గొడవలే కొనసాగుతున్నాయా అనే సందేహం ప్రజల్లో తీవ్రంగా నెలకొంద ని తెలిపారు

కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రుల మధ్య జరుగుతున్న గొడవలు, కమిషన్ల పంచాయతీలు రోజు రోజుకు బయటపడుతూ, పాలన ఎంత దారుణంగా మారిందో స్పష్టంగా చూపిస్తున్నాయ ని

సింగరేణిలో గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా అవకతవకలకు పాల్పడిన విషయం అందరికీ తెలిసిందే. ఒకవేళ హరీష్ రావు గారు నిజంగా ఎంక్వైరీ జరగాలని కోరుకుంటే, ఆ విచారణ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రోజు నుంచి ఇప్పటి వరకు సింగరేణిలో జరిగిన అన్ని వ్యవహారాలపై జరగాల్సిందే.అని

సీబీఐ అయినా, సిట్ అయినా, విజిలెన్స్ అయినా.. ఏ దర్యాప్తు సంస్థ అయినా సరే, సింగరేణిని బీఆర్ఎస్ తమ సొంత ఆస్తిలా వాడుకున్న కాలం నుంచి, ఈ రోజు కాంగ్రెస్ మంత్రులు "మా వాళ్లకే కాంట్రాక్టులు ఇవ్వాలి" అని కొట్లాడుకునే స్థాయి వరకూ సమగ్ర దర్యాప్తు జరిపించాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తోంద ని అన్నారు

హరీష్ రావు గారు బీఆర్ఎస్ పార్టీని సుద్దపూసలా చూపించే ప్రయత్నం చేస్తున్నారు. కానీ ఈ రాష్ట్రాన్ని మొదట భ్రష్టు పట్టించింది బీఆర్ఎస్ పార్టీయే. ఆ పాపాన్ని కొనసాగిస్తున్నది కాంగ్రెస్ పార్టీ. రెండు పార్టీలు పాపాత్ములే.

బీఆర్ఎస్–కాంగ్రెస్ రెండు పార్టీలూ సింగరేణి కార్మికుల రక్తాన్ని పీల్చాయి. కార్మికుల జీవితాలతో, ఉద్యోగాలతో తమ లాభాలు, తమ కమిషన్ల కోసం ఆడుకున్నారు.

అందుకే గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం.. ఈ రెండూ సింగరేణికి, తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాల ని డిమాండ్ చేశారు

నైని బ్లాక్ టెండర్లు ఎందుకు ఇచ్చారు? ఎందుకు పారదర్శకత లేదు? ఎందుకు క్యాన్సిల్ చేశారు? ఎవరికి ఎంత ముడుపులు పుట్టాయి? ఈ విషయాలన్నింటిపై తెలంగాణ ప్రజలకు స్పష్టత ఇవ్వాలి.

రాష్ట్ర ప్రభుత్వానికి సిట్ ఉంది, విజిలెన్స్ ఉంది. కేంద్రంలో సీబీఐ, ఈడీ ఉన్నాయి. ఏ సంస్థ దర్యాప్తు చేసినా సరే, దర్యాప్తు స్కోప్ బీఆర్ఎస్ ప్రభుత్వ కాలం నుంచే ప్రారంభం కావాల ని పేర్కొన్నారు

2024లో సైట్ విజిట్ తర్వాత జరిగిన టెండర్లే కాదు, అంతకుముందు టీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇచ్చిన టెండర్లు ఎందుకు ఇచ్చారు, ఎందుకు క్యాన్సిల్ చేశారు అన్న అంశాలన్నింటిపై కూడా సమగ్ర విచారణ జరపాల్సిందే అని

గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై విచారణ జరగకుండా, బీఆర్ఎస్ ప్రభుత్వం సీబీఐ తెలంగాణలోకి రాకుండా జీఓ తీసుకొచ్చింది. సీబీఐ దర్యాప్తు కావాలంటే రాష్ట్ర ప్రభుత్వ అనుమతి లేదా కోర్టు ఆదేశం అవసరం. ఈడీ విషయంలో అలా కాదు. ఈడీ అనేక కేసుల్లో దర్యాప్తు చేసి, కేసులు కూడా నమోదు చేసింద ని అన్నారు

ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం, కోల్ స్కామ్ – ఇవన్నీ సెలెక్టివ్ అంశాల్లో మాత్రమే కాకుండా హోలిస్టిక్‌గా, పూర్తి స్థాయిలో దర్యాప్తు జరగాలి. లక్షల కోట్ల రూపాయల కాళేశ్వరం ప్రాజెక్ట్ మొత్తంపై విచారణ జరగాల్సిందే.అని

సింగరేణిలో కేంద్ర ప్రభుత్వానికి 49 శాతం షేర్ మాత్రమే ఉంది. అడ్మినిస్ట్రేటివ్ కంట్రోల్ మొత్తం రాష్ట్ర ప్రభుత్వానిదే. కేంద్ర ప్రభుత్వం ఒక్క ప్యూన్‌ను కూడా అపాయింట్ చేయలేదు, ఒక్క ప్యూన్‌ను కూడా ట్రాన్స్‌ఫర్ చేయలేదు.

సింగరేణి–కోల్ ఇండియా మధ్య ఉన్న 40 ఏళ్ల ఒప్పందాన్ని ప్రజల ముందు పెట్టాలి. ప్రాఫిట్ వచ్చినా, లాస్ వచ్చినా దానికి పూర్తి బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే.అని తెలిపారు

ఇది టీవీ ఛానళ్ల మధ్య గొడవ కాదు. ఇది కాంగ్రెస్‌లోని మంత్రుల మధ్య, గ్రూపుల మధ్య జరుగుతున్న గొడవ. తుపాకీ పెట్టి కార్పొరేట్ కంపెనీలను బెదిరించడం, పేపర్లలో వార్తలు రాగానే టెండర్లు క్యాన్సిల్ చేయడం.. ఇవన్నీ పారదర్శకత లేనదనడానికి నిదర్శనాలు.

భారతీయ జనతా పార్టీలోని ఒక వర్గం బీఆర్ఎస్‌కు, మరో వర్గం కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తుందన్న ప్రచారం పూర్తిగా అవాస్తవం. ఇది కాంగ్రెస్–బీఆర్ఎస్ సృష్టించిన కథనం మాత్రమే. బీజేపీ ఒక టీమ్. టీం బీజేపీగా ఐక్యంగా పనిచేస్తుంద ని అన్నారు

దర్యాప్తు సంస్థలపై మాకు ఎలాంటి నియంత్రణ లేదు. మేము కేవలం డిమాండ్ చేస్తాం. రెండు సంవత్సరాలుగా ఫోన్ ట్యాపింగ్ విచారణ సాగుతూనే ఉంది. అధికారులను మాత్రమే బలి చేసి, రాజకీయ నాయకులను ఎందుకు అరెస్ట్ చేయడం లేదు అనే ప్రశ్నకు కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి సమాధానం రావాలి.

మునుగోడు ఎన్నికల ముందు బీజేపీని ఓడించేందుకు ఫోన్ ట్యాపింగ్ చేశారు. ఇది కాంగ్రెస్‌పై కాదు.. బీజేపీపై చేసిన కుట్ర . అని మండిపడ్డారు

ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టంగా చెప్పారు.. వెస్ట్ బెంగాల్ తర్వాత తెలంగాణ. తెలంగాణ ప్రజలకు బీజేపీపై నమ్మకం ఉంది. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీని గెలిపించండి. తెలంగాణలో బీజేపీ అధికారంలో వచ్చాక.. డబుల్ ఇంజన్ సర్కార్‌తో తెలంగాణ రూపురేఖలు మార్చుతాం. నిజమైన బంగారు తెలంగాణగా మారుస్తాం. అని

మొత్తంగా చెప్పాలంటే, సింగరేణిలో జరిగిన అన్ని అవకతవకలకు, నైని బ్లాక్ స్కామ్‌కు కాంగ్రెస్–బీఆర్ఎస్ ప్రభుత్వాలే కారణం. ఈ వ్యవహారంపై పూర్తి స్థాయి పారదర్శక విచారణ జరిపి, దోషులను శిక్షించాల్సిందే.అని చెప్పారు

ఈ మీడియా సమావేశంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి బిజెపి ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్ బిజెపి తెలంగాణ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి గారు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పెద్ద మొత్తంలో నిధుల

**• ఒకే రోజు 23 వేల మందికి రూ.262.51 కోట్ల చెల్లింపులు**

హైదరాబాద్, జనవరి 20 భారతీయ వెలుగు

రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్ల పథకంలో సొంత ఇంటిని నిర్మించుకుంటున్న సుమారు 23 వేల మంది లబ్ధిదారులకు రూ. 262.51 కోట్లను విడుదల చేశారు. ఈ మొత్తాన్ని ఆధార్ నెంబరు ఆధారంగా లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా జమ చేసినట్లు హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరక్టర్ శ్రీ వి.పి.గౌతం తెలిపారు. ఈ వారం చేసిన చెల్లింపుల్లో, బేస్ మెంట్ స్థాయి నిర్మాణపు పనులను పూర్తి చేసిన లబ్ధిదారులు 2763 ఉండగా, గోడలు – శ్లాబ్ కట్టడాల స్థాయి దాటిన వారు 20,186 ఉన్నారని ఆయన వివరించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రతి బిల్లులను విడుదల చేస్తున్న సంగతి తెలిసిందే.

ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా ఈ ఏడాది మార్చి నాటికల్లా ఒక లక్ష ఇండ్లను పూర్తి చేయడంతోపాటు, తదుపరి దశను ప్రారంభించడానికి ప్రభుత్వ యంత్రాంగం సన్నద్ధమవుతున్నదని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణపు పనులు జోరుగా కొనసాగుతున్నాయని, మార్గదర్శకాలకు అనుగుణంగా (400–600 చదరపు అడుగుల విస్తీర్ణం మొదలైనవి) ఇండ్లు కట్టుకుంటున్న వారందరికీ బిల్లులు సకాలంలో విడుదల అవుతున్నాయన్నారు. పూర్తి పారదర్శకంగా, ఆన్ లైన్ లోనూ, క్షత్ర స్థాయిలోనూ నిశిత పరిశీలన అనంతరమే బిల్లుల మొత్తం మంజూరవుతుందన్నారు.

కాగా రాష్ట్ర వ్యాప్తంగా ఇంతవరకు 2.50 లక్షల ఇండ్ల పనులు ప్రారంభమయ్యాయని, వీటిలో సుమారు 1.25 లక్షల ఇండ్లు గోడలు, శ్లాబ్ లు అయిపోయి త్వరలోనే పూర్తి కానున్నాయని మరో 75 వేల ఇండ్ల పనులు బేస్ మెంట్ స్థాయిని దాటిపోయాయని హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరక్టర్ శ్రీ వి.పి.గౌతం తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పనుల పురోగతిపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ జిల్లాల్లో కలెక్టర్లు తరచు క్షత్రస్థాయిలో తనిఖీలు చేస్తున్నారని, నిత్యం సమీక్షలు నిర్వహిస్తూ నిరంతరం పర్యవేక్షస్తున్నారన్నారు.

ఇదిలా ఉంటే ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇంతవరకు మొత్తం రూ. 4351 కోట్లకు పైగా నిధులను లబ్ధిదారులకు విడుదల చేశామని, బిల్లులను విడుదల చేయడంలో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకుంటున్నామని మేనేజింగ్ డైరక్టర్ శ్రీ గౌతం వివరించారు.

# స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీలేని రుణాలు మంజూరు

హైదరాబాద్ జనవరి 20 భారతీయ వెలుగు

మహిళలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీలేని రుణాలు మంజూరు చేయడం జరిగిందని రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.

మంగళవారం ఆలేరు మండల కేంద్రంలో వై.యస్.యన్ గార్డెన్స్ లో స్వయం సహాయక సంఘాల సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య, జిల్లా కలెక్టర్ హనుమంతరావు తో కలిసి వడ్డీ లేని ఋణాల చెక్కును పంపిణీ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం అనేక సంక్షమ పథకాలను అమలు చేస్తుందని అందులో భాగంగా స్వయం సహాయక సంఘాల సభ్యులకు వడ్డీ లేని రుణాలను మంజూరు చేయడం జరిగిందని అన్నారు.కోటి మంది



మహిళలను కోటీశ్వరులను చేయాలనే ధృఢ సంకల్పంతో గత రెండు సంవత్సరాల నుండి మెప్మా ద్వారా స్త్రీ శక్తి మరియు స్త్రీల యొక్క ఆర్థిక బలోపేతానికి కొరకై కృషి చేయుచూ ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో బాగంగా 375 మహిళా సంఘాలకు రూ.78,87,160 /–లు వడ్డీ లేని రుణాల చెక్కును స్వయం సహాయక సంఘాల సభ్యులకు అందజేశారు.ప్రస్తుత ఆర్థిక సంవత్సరములో వివిధ బ్యాంకులు మరియు స్త్రీ నిధి వారి సహకారముతో 179 సంఘాలకు రూ.15,29,00,000/–లు బ్యాంకు లింకేజీ చెక్కును స్వయం సహాయక సంఘాల సభ్యులకు అందజేయడం జరిగింది.ఆలేరు మున్సిపాలిటీలో 176 మందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరి చేయడం జరిగిందని తెలిపారు. పట్టణంలోని 1065 వీధి వ్యాపారులను గుర్తించి వారికి రుణాలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.కావున మహిళా సంఘ సభ్యులు ప్రభుత్వం అందించిన లోన్లను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి పథంలో ముందుకు వెళ్లాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య మహేందర్ రెడ్డి, ఇతర ప్రజా ప్రతినిధులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు చేయాలి

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్ భారతీయ వెలుగు




ఈనెల 26న జిల్లా కేంద్రంలో నిర్వహించే గణతంత్ర దినోత్సవానికి అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణ ఏర్పాట్లపై పోలీస్ కమిషనర్ గౌస్ ఆలంతో కలసి కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలీసు కవాతు మైదానంలో నిర్వహించే గణతంత్ర దినోత్సవ వేడుకలకు స్టేజీ, పార్కింగ్, విద్యుత్, అలంకరణ, సౌండ్ తదితర ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. మున్సిపల్ అధికారుల ఆధ్వర్యంలో తాగునీరు ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్, ఫైర్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. పాఠశాల విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని, చిన్నారులు ఎక్కువ సంఖ్యలో వేడుకలకు హాజరయ్యేలా చూడాలని విద్యాశాఖ అధికారులు ఆదేశించారు. వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించిన స్టాళ్లు ఏర్పాటు చేయాలని అన్నారు. 108, 102, బాల రక్షక్, సఖి వాహనాలను ప్రదర్శనలో ఉంచాలన్నారు. ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందించేందుకు సంబంధిత శాఖల అధికారులు ఉత్తమ సేవలు అందించిన సిబ్బంది పేర్లను పరిశీలించి నివేదికలు పంపాలని సూచించారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ వేడుకలకు పోలీస్ కవాతు మైదానంలో పకడ్బందీ ఏర్పాట్లు చేస్తామని అన్నారు. పోలీస్ బందోబస్తు తో పాటు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మి కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డీవో మహేశ్వర్ ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని 18 వ వార్డు ప్రజలు కాంగ్రెస్ పార్టీలో చేరిక

**హుజురాబాద్ జనవరి 20 భారతీయ వెలుగు ప్రతినిధి**




నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో మంగళవారం రోజున హుజూరాబాద్ పట్టణం లోని 18వ వార్డుకు సంబంధించిన సుమారు 50మంది కాంగ్రెస్ పార్టీ కండువ కప్పుకున్నారు. ఈ సందర్భంగా వొడితల ప్రణవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం 6 గ్యారంటీల అమలుతోపాటు రాష్ట్ర అభివృద్ధి చేస్తున్నందున కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ప్రజల ఆసక్తి చెబుతున్నారు అని అన్నారు. ప్రజా పాలనలో రాష్ట్రం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతుందని అన్నారు. రానున్న కాలంలో ప్రజలకు మరింత చేరువగా పరిపాలన ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా 18 వ వార్డు సభ్యులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి పార్టీలో చేరామని అన్నారు. నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రణవ్ నియోజక వర్గంలో పలు అభివృద్ధి పనులు చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారని, ప్రణవ్ వెంట నడుస్తూ అభివృద్ధిలో పాలుపంచుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో 18 సభ్యులు జమాలపూర్ రాణి, జమాల్ పూరచవతీతీచనిల్,కందుల సందీప్ జన్ను మార్టిన్, కోయిల్ కార్ సాయిరాం, కోయిలకార్ శ్రీకాంత్, తాళ్లపల్లి నరేష్, నాగరాజు, వెంకట్రాజం, అనిత, సబితా, అనిత, పర్వీన్, విజయ, స్వప్న, శశిరేఖ, రామ, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## మల్లారెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన హుజురాబాద్ కాంగ్రెస్ ఇన్ చార్జి వోడితల ప్రణవ్ బాబు

**భారతీయ వెలుగు ప్రతినిధి ఇల్లందకుంట జనవరి 20**




ఇల్లందకుంట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, బోగంపాడ్ మాజీ ఎంపీటీసీ ఎక్కటి సంజీవ్ రెడ్డి తండ్రి ఎక్కటి మల్లారెడ్డి ఇటీవల కన్నుమూయడం పట్ల హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్ బాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మల్లారెడ్డి మృతివార్త తెలుసుకున్న వెంటనే ఆయన వారి స్వగ్రామానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ఈ సందర్భంగా మల్లారెడ్డి భౌతికకాయానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన ప్రణవ్ బాబు, అనంతరం మల్లారెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, ఈ కఠిన సమయంలో కాంగ్రెస్ పార్టీ సంపూర్ణంగా అండగా ఉంటుందని భరోసా కల్పించారు. మల్లారెడ్డి సమాజానికి చేసిన సేవలను ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు.

అనంతరం మాట్లాడిన ప్రణవ్ బాబు, మల్లారెడ్డి లాంటి నాయకుల సేవలు ఎప్పటికీ మరువలేమని, వారి ఆశయాలను కొనసాగించడమే వారికి ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఈ దుఃఖ సమయంలో కుటుంబ సభ్యులు మనోధైర్యాన్ని కోల్పోకుండా ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో ఇల్లందకుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్ది కుమార్, సీనియర్ నాయకులు కాటంగురి శ్రీకాంత్ రెడ్డి, అన్నం ప్రవీణ్ తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొని మల్లారెడ్డి కుటుంబానికి తమ సానుభూతిని తెలిపారు.

## 2 రోజులు లేడీస్ టైలర్స్ బంద్

**భారతీయ వెలుగు ప్రతినిధి వేములవాడ**



వేములవాడ పట్టణంలోని లేడీస్ టైలర్స్ ను 2 రోజుల పాటు బంద్ చేస్తున్నామని, కస్టమర్లు ఈ బంద్ కు సహకరించాలని లేడీస్ టైలర్ల సంఘం అధ్యక్షులు సింగర్ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం పట్టణంలో లేడీస్ టైలర్ల సంఘం యూనియన్ సభ్యులు సమావేశం నిర్వహించి ఈనెల 20, 21 రెండు రోజులపాటు బంద్ చేయాలని ఏకగ్రీవంగా తీర్మానించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాకు వచ్చే పనిని పెద్ద పెద్ద షాపింగ్ మాల్స్, మ్యాచింగ్ సెంటర్స్ యజమానులు వేరే వాళ్లకు అప్పజెప్పడం మూలంగా జీవనోపాధి దెబ్బతింటుందని, దీంతో షాపుల కిరాయిలు కట్టలేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. నూతనంగా టైలర్స్ షాప్స్ ఏర్పాటు చేసుకున్న వారు సభ్యత్వం తీసుకోవడంలేదని, వారు యూనియన్ లో తప్పకుండా సభ్యత్వం తీసుకొని యూనియన్ బలోపేతానికి పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు వాసం భూమేశ్వర్, ప్రధాన కార్యదర్శి కోడం సురేష్, ఉపాధ్యక్షులు గుడిసెల ఆశ, కోశాధికారి ఖాజానైమోద్దీన్ (పాషా ), సంయుక్త కార్యదర్శి అన్నె సంగీత,సహాయ కార్యదర్శి నాగుల సురేష్, ప్రచార కార్యదర్శి సత్యం తో పాటు సంఘ సభ్యులు వజ్రమ్మ, భాగ్యశ్రీ, మానస,నిరోష, అపర్ణ,మంజుల,రమ్య,వీణ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 22న ఎక్సైజ్ స్టేషన్ లో వాహనాల వేలం

**– వేములవాడ ఎక్సైజ్ సీఐ రాజశేఖర్ రాజు**

**భారతీయ వెలుగు ప్రతినిధి వేములవాడ**

వేములవాడ పట్టణంలోని ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ లో ఈనెల 22న డిపిఈఓ ఆదేశాల మేరకు వాహనాల వేలం నిర్వహిస్తున్నట్లు ఎక్సైజ్ సీఐ రాజశేఖర్ రాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ కేసుల్లో పట్టుబడిన ద్విచక్ర వాహనాలను ఈనెల 22 గురువారం ఉదయం 11 గంటలకు ఎక్సైజ్ స్టేషన్ లో వేలం నిర్వహిస్తున్నామని, వేలంపాటలో పాల్గొనే వారు వాహన రుసుము పై 50 శాతం

# ఆలయ ఫౌండేషన్ మానవతా సేవలు

## వల్బాపూర్ గ్రామానికి ఆక్సిజన్ కాన్సెంట్రేటర్ అందజేత

**భారతీయ వెలుగు ప్రతినిధి వీణవంక జనవరి 20**




కరీంనగర్ జిల్లా వీణవంక మండలం వల్బాపూర్ గ్రామానికి చెందిన గీత కార్మికుడు దొమ్మటి అంకూస్ గౌడ్ (వయస్సు 82) గత కొద్ది రోజులుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. వృద్ధాప్యం మరియు శ్వాస సంబంధిత సమస్యల కారణంగా ఆయన ఆరోగ్య పరిస్థితి విషమించడంతో వైద్యులు నిరంతర ఆక్సిజన్ సహాయం అవసరమని సూచించారు. అయితే ఆర్థిక పరిస్థితులు అనుకూలించకపోవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామానికి చెందిన నేతలు మరియు కుటుంబ సభ్యులు ఆలయ ఫౌండేషన్ కో--ఆర్డినేటర్ గాదె గుణసాగర్ ను సంప్రదించారు. బాధిత కుటుంబ పరిస్థితిని గమనించిన గాదె గుణసాగర్ వెంటనే స్పందించి, ఆలయ ఫౌండేషన్ మార్గదర్శకులు పరికిపండ్ల నరహరి ఐఏఎస్ దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్లారు. మానవతా దృక్పథంతో స్పందించిన పరికిపండ్ల నరహరి ఐఏఎస్ సహకారంతో ఆలయ ఫౌండేషన్ తరపున దొమ్మటి అంకూస్ గౌడ్ కు అవసరమైన ఆక్సిజన్ కాన్సెంట్రేటర్ ను అందజేశారు.

ఈ ఆక్సిజన్ కాన్సెంట్రేటర్ అందజేతతో బాధితుడి ఆరోగ్య పరిస్థితి మెరుగుపడే అవకాశం ఉందని కుటుంబ సభ్యులు భావిస్తున్నారు. అత్యవసర సమయంలో ఆలయ ఫౌండేషన్ ముందుకు వచ్చి సహాయం చేయడం అభినందనీయమని గ్రామస్తులు కొనియాడారు. ముఖ్యంగా పేద గీత కార్మిక కుటుంబానికి ఇలాంటి సహాయం అందించడం సమాజంలో మానవత్వానికి నిదర్శనమని పలువురు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండేషన్ కో--ఆర్డినేటర్ గాదె గుణసాగర్ తో పాటు గ్రామానికి చెందిన నేత దొమ్మటి రాజమల్లు గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అవసరంలో ఉన్న ప్రతి పేద కుటుంబానికి ఆలయ ఫౌండేషన్ ఎప్పుడూ అండగా నిలుస్తుందని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. అలాగే మానవ సేవే మాధవ సేవ అనే భావనతో ఆలయ ఫౌండేషన్ నిరంతరం సేవలు అందిస్తోందని పేర్కొన్నారు.

అత్యవసర పరిస్థితుల్లో స్పందించి, ప్రాణాలను కాపాడే దిశగా ముందడుగు వేసిన ఆలయ ఫౌండేషన్ కు వల్బాపూర్ గ్రామ ప్రజలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై విద్యార్థులకు అవగాహన తప్పనిసరి

**– జిల్లా కలెక్టర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్నేహిత కార్యక్రమం**

**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట జనవరి 20**




జమ్మికుంట మండలంలోని గండ్రపల్లి గ్రామంలో ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వరుణ ఆధ్వర్యంలో నిర్వహించగా, జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చందు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ చందు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, స్నేహిత కార్యక్రమం ప్రధాన లక్ష్యం బాలికలను శక్తివంతం చేయడం, వారికి భద్రత కల్పించడం మరియు పోక్సో వంటి చట్టపరమైన హక్కులపై అవగాహన కల్పించడమేనని తెలిపారు. ముఖ్యంగా బాలికలు తమను తాము రక్షించుకునే విధంగా ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవాలని, మంచి స్పర్శ (గుడ్ టచ్) మరియు చెడు స్పర్శ (బ్యాడ్ టచ్) మధ్య తేడాను స్పష్టంగా తెలుసుకోవాలని సూచించారు. మంచి స్నేహితులను ఎంపిక చేసుకోవడం కూడా ఎంతో ముఖ్యమని అన్నారు. ప్రతి పాఠశాలలో స్నేహిత ఫిర్యాదుల పెట్టెను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పాఠశాల సిబ్బంది గానీ, బయట వ్యక్తుల నుంచి గానీ ఏమైనా ఇబ్బందులు ఎదురైతే విద్యార్థులు ఎలాంటి భయం లేకుండా ఫిర్యాదు పెట్టెలో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ ఫిర్యాదులను షీటీం బృందాలు పర్యవేక్షించి తగిన చర్యలు తీసుకుంటాయని వివరించారు.

బాలికల భద్రత అనేది కేవలం పోలీస్ లేదా ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, కుటుంబం, సమాజం, విద్యావ్యవస్థ అందరూ సమానంగా బాధ్యత వహించాలని డాక్టర్ చందు పేర్కొన్నారు. ఎవరైనా బాలికలను వేధించినా లేదా అసభ్యకరంగా ప్రవర్తించినా వెంటనే డయల్ 100కు ఫిర్యాదు చేస్తే పోలీసులు తక్షణమే స్పందిస్తారని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తన, మానసిక పరిస్థితిపై ఎప్పటికప్పుడు దృష్టి పెట్టాలని, పాఠశాలల్లో భద్రతా వాతావరణం సృష్టించడం అందరి బాధ్యత అని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో గండ్రపల్లి గ్రామ సర్పంచ్ తోట కవిత, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ చందన, పాఠశాల ప్రిన్సిపాల్ ఇందిర, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి, ఐసిపిఎస్ కోఆర్డినేటర్ రమేష్, హెల్త్ సూపర్వైజర్ సదానందం, పంచాయతీ సెక్రటరీ రాములు, హెల్త్ అసిస్టెంట్ నరేందర్, ఏఎనచవతీతీచం మణెమ్మ, ఆశా కార్యకర్త దీపిక, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## 12వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా తంగేళ్ల స్వప్న కృష్ణమోహన్..

**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట జనవరి 20**

» అవకాశం ఇచ్చి గెలిపిస్తే నిస్వార్థంగా సేవ చేస్తా.
» రాజకీయాలకు అతీతంగా వార్డును అభివృద్ధి చేస్తా.
» ఆశీర్వదించి గెలిపించండి వార్డు ప్రజలను కోరిన స్వప్న కృష్ణమోహన్..



జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 12వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా తంగేళ్ల స్వప్న కృష్ణమోహన్ బరిలో ఉన్నారు. విద్యావంతురాలైన స్వప్న రాజకీయాల్లోకి రావాలని ప్రజలకు నిస్వార్థంగా సేవ చేయాలనే సంకల్పంతో తన అదృష్టాన్ని పరీక్షించుకుంటూ వార్డు ప్రజల ఆశీర్వాదంతో మున్సిపల్ ఎన్నికల బరిలో దిగుతున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రాజకీయ నేపథ్యం కలిగిన తన కుటుంబం నుండి ఈసారి అవకాశం వచ్చిందని 12వ అవార్డు ప్రజలు తమ ఆడబిడ్డగా భావించి ఆశీర్వదించి ఒక అవకాశం కల్పిస్తే నిస్వార్థంగా సేవ చేస్తూ వారికి 24 గంటలు అందుబాటులో ఉంటానని ఆమె తెలిపారు. స్వార్థం కోసం రాజకీయాల్లోకి రావడంలేదని నిస్వార్థంగా నిష్పక్షపాతంగా ప్రజాసేవ చేయాలనే సంకల్పంతో ఎన్నికల బరిలో ఉండటం జరుగుతుందని ఆమె తెలిపారు. మెరుగైన సమాజం ఏర్పాడాలంటే సమస్యలపై అవగాహనతో పాటు ప్రజల మన్ననలు పొందాలని కుటిల రాజకీయాలకు దూరంగా ఉంటూ సేవే లక్ష్యంగా పనిచేయాలని మీ ముందుకు వస్తున్నానని మీ బిడ్డకు మీ ఆశీర్వాదం అందించి ఆదరిస్తే గెలిచి మీకు అండగా ఉంటానని ఆమె ఈ సందర్భంగా తెలిపారు. 12వ వార్డులో పుట్టి పెరిగిన కుటుంబంలో ఉన్నానని ఇక్కడి స్థితిగతులపై పూర్తి అవగాహన ఉందని పార్టీలకు అతీతంగా నన్ను ఆశీర్వదించి గెలిపిస్తే సేవకురాలిగా పని చేస్తానని ఆమె తెలిపారు. అభివృద్ధి విషయంలో రాజీపడకుండా సమస్యల పరిష్కారంలో ముందుంటానని ఒక్క అవకాశం ఇచ్చి గెలిపించాలని ఆమె చేతులెత్తి ప్రార్థించారు.

## మహిళల ఆర్థిక స్వావలంబనే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం...

**-రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ**
**-మహిళా సంఘాలకు రూ.74.26 లక్షల వడ్డీలేని రుణాలు పంపిణీ**
**-6,584 మంది మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ**

**భారతీయ వెలుగు, అందోలు/ సంగారెడ్డి ప్రతినిధి:**




మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. మంగళవారం సంగారెడ్డి జిల్లా జోగిపేట పట్టణంలోని శ్రీరామ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని అందోల్--జోగిపేట మున్సిపల్ పరిధిలోని మహిళా సంఘాల సభ్యులకు వడ్డీలేని రుణాల చెక్కులు, అలాగే ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహిళా సంఘాల ద్వారా గ్రామీణ, పట్టణ స్థాయిలో ఆర్థిక అభివృద్ధి సాధ్యమతుందన్నారు. చిన్న వ్యాపారాలు, స్వయం ఉపాధి కార్యక్రమాల ద్వారా మహిళలు కుటుంబాలను ఆర్థికంగా ముందుకు తీసుకెళ్తున్నారని ఆయన ప్రశంసించారు. అందోల్--జోగిపేట మున్సిపల్ పరిధిలోని మహిళా సంఘాలకు మొత్తం రూ.74.26 లక్షల వడ్డీలేని రుణాల చెక్కులను మంత్రి పంపిణీ చేసారు. ఈ రుణాలను సద్వినియోగం చేసుకొని మహిళలు స్వయం ఉపాధి కార్యక్రమాల్లో ముందడుగు వేయాలని మంత్రి సూచించారు. అలాగే మహిళల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ పథకం కింద మొత్తం 6,584 మంది మహిళా సభ్యులకు ఇందిరమ్మ చీరలను మంత్రి పంపిణీ చేసారు. పేద మహిళలకు గౌరవం, భరోసా కల్పించడమే ఇందిరమ్మ పథకం లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం మహిళల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వారి జీవితాల్లో గణనీయమైన మార్పు తీసుకువస్తున్నాయని, భవిష్యత్తులో కూడా మహిళల అభివృద్ధికి మరిన్ని కార్యక్రమాలు చేపడతామని మంత్రి దామోదర రాజనర్సింహ స్పష్టం చేశారు. ఆందోల్ ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాట్లు అయితే స్థానిక మహిళలకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని మంత్రి అన్నారు. పార్టీలకతీతంగా పేదలకు ఇళ్ల స్థలాలు అందించాలనే ఉద్దేశంతో ఆందోల్ లో ఐదు ఎకరాల భూమిని ప్లాటుగా విభజించి పంపిణీ చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉందని చెప్పారు. అలాగే మహిళలకు నాణ్యతతో కూడిన చీరల పంపిణీ, సన్న బియ్యం సరఫరా, ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యాల వంటి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంజయ్య, అడిషనల్ కలెక్టర్ పాండు, మార్కెట్ కమిటీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి, మున్సిపల్ మజీద్ కౌన్సిలర్లు చిట్టిబాబు, సురేందర్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ రవీందర్, మెప్మా పీడీ రామాచారి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శివప్రసాద్, తహసిల్దార్ మధుకర్ రెడ్డి, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పాత్రికేయుల సమస్యలపై పోరాటమే శరణ్యం

» ప్రమాదం అంచున పత్రికా స్వేచ్ఛ
» సమస్యలపై రాజీలేని పోరాటానికి సిద్ధమైన టీడబ్ల్యూజేఎఫ్
» జర్నలిస్టుల హక్కుల సాధనకు ఏకైక వేదిక ఫెడరేషన్
» సంఘం బలోపేతానికి సమిష్టి పోరాటం అవసరం
» ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మామిడి సోమయ్య






**హైదరాబాద్, జనవరి 20: భారతీయ వెలుగు ప్రతినిధి**

తెలంగాణలో జర్నలిస్టుల హక్కులు, వృత్తి స్వేచ్ఛ, జీవన భద్రత తీవ్రమైన ప్రమాదపు అంచున నిలిచాయని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య ఆందోళన వ్యక్తం చేశారు. పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి పోరాటమే ఏకైక శరణ్యమని, ప్రభుత్వాలు ఎన్ని మారినా జర్నలిస్టుల పట్ల నిర్లక్ష్య ధోరణి మాత్రం మారలేదని ఆయన తీవ్రంగా విమర్శించారు. రాబోయే రోజుల్లో జర్నలిస్టులకు మరింత గడ్డు పరిస్థితులు తప్పవని, ఈ పరిస్థితులను ఎదుర్కోవాలంటే ఐక్య పోరాటమే మార్గమని ఆయన స్పష్టం చేశారు.

మంగళవారం హైదరాబాద్ రాంనగర్ లోని రాజ్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన టీడబ్ల్యూజేఎఫ్ హైదరాబాద్ జిల్లా సన్నాహక సమావేశంలో మామిడి సోమయ్య ప్రధానోపన్యాసం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత గత ప్రభుత్వం రెండు పర్యాయాలు అధికారంలో ఉన్నా జర్నలిస్టుల సమస్యలను పూర్తిగా విస్మరించి తీరని అన్యాయం చేసిందని ఆరోపించారు. అదే బాటలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కొనసాగుతోందని, అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచినా జర్నలిస్టులకు కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు జారీ చేయలేకపోయిందని విమర్శించారు.

రివ్యూ కమిటీ పేరుతో కాలయాపన చేస్తూ, చివరకు జర్నలిస్టులను ఆందోళనకు గురిచేసే జీవో 252ను జారీ చేయడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. రాబోయే ఒకటి, రెండు నెలలు జర్నలిస్టుల భవితవ్యానికి అత్యంత కీలకమని, అక్రెడిటేషన్ కార్డుల సంఖ్యను గణనీయంగా తగ్గించబోతున్నారనే ప్రచారం జర్నలిస్టులలో భయాందోళనలకు కారణమవుతోందని తెలిపారు. అక్రెడిటేషన్లు తగ్గిస్తే టీడబ్ల్యూజేఎఫ్ ఊరుకునేది లేదని, రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలకు సిద్ధమని స్పష్టం చేశారు.

జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు, పెన్షన్ స్కీం, హెల్త్ కార్డులు, విధి నిర్వహణలో దాడుల నివారణకు ప్రత్యేక కమిటీలు, జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం అమలు వంటి డిమాండ్ల సాధనకై ఫెడరేషన్ ఆధ్వర్యంలో బలమైన, దీర్ఘకాలిక పోరాటం చేయాలని మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. పాత్రికేయ వృత్తి సమాజానికి నాలుగో స్తంభమని, అలాంటి వృత్తిని నిర్వీర్యం చేయడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని హెచ్చరించారు.

మీడియా సంస్థలు, జర్నలిస్టుల సంఖ్య అధికంగా ఉన్న హైదరాబాద్ జిల్లాలో ఐక్యత కొరవడిందని, ఈ పరిస్థితిని అధిగమించేందుకు టీడబ్ల్యూజేఎఫ్ వేదికగా జర్నలిస్టుల ఐక్యతను మరింత బలోపేతం చేయాలని ఆయన కోరారు. జర్నలిస్టులంతా వ్యక్తిగత ప్రయోజనాలను పక్కనపెట్టి, వృత్తి పరిరక్షణ కోసం సంఘటితంగా నిలవాల్సిన అవసరం ఉందని అన్నారు.

ఫెడరేషన్ రాష్ట్ర కో--కన్వీనర్లు పులిపలుపుల ఆనందం, బండి విజయ్ కుమార్, తన్నీరు శ్రీనివాస్, సీనియర్ సభ్యులు బొల్లం శ్రీనివాస్, సీహెచ్ వీరారెడ్డి తదితరులు మాట్లాడుతూ, హైదరాబాద్ లోని ఫెడరేషన్ వ్యవస్థాపక సభ్యులంతా కలిసిరావాలని, జర్నలిస్టుల సమస్యల సాధనకు రాబోయే రోజుల్లో చేపట్టే ఉద్యమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. జర్నలిస్టుల ఐక్యతే వారి బలమని, ఆ బలాన్ని ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చేందుకు వినియోగించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు కె. పాండు రంగారావు, నాగరాజు, యర్రమిల్లి రామారావు, రఘురాం, హెచ్ యూజే నాయకులు వర్కాల కృష్ణ, గజ్జల వీరేశం, ఎన్.సీహెచ్ రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మామిడి సోమయ్య పలువురు నూతన జర్నలిస్టులకు టీడబ్ల్యూజేఎఫ్ హైదరాబాద్ జిల్లా సభ్యత్వాలను అందజేశారు.

టీడబ్ల్యూజేఎఫ్ హైదరాబాద్ జిల్లా అడ్ హక్ కమిటీ ఏర్పాటు

టీడబ్ల్యూజేఎఫ్ హైదరాబాద్ జిల్లా సన్నాహక సమావేశంలో జిల్లా అడ్ హక్ కమిటీని ఏర్పాటు చేశారు. కమిటీ కన్వీనర్?గా వి. రవికుమార్ (బీజే టీవీ) నియమితులయ్యారు. కో--కన్వీనర్లుగా గజ్జల వీరేశం (సాక్షి), బి. గోపాల్ (ఆంధ్రజ్యోతి), వర్కాల కృష్ణయ్య (నమస్తే తెలంగాణ), కె. నర్సింగ్ రావు (సూర్య), ఆర్. వెంకటేశ్వర్లు (ఆంధ్రప్రభ), వి. శ్రీనివాస్ (మనం బ్యూరో), రాజేష్ గౌడ్ (వార్త), బి. శ్రీనివాస్ (ప్రజాజ్యోతి), ఎం. శ్రీశైలం (వాయిస్ టుడే), ఆర్. శ్రీనివాస్ గౌడ్ (సాక్షి డిజిటల్ న్యూస్), వెంకట్ (యామ్స్ న్యూస్ ఇంగ్లీష్ డైలీ), సీహెచ్ బ్రహ్మం (ఏబీ న్యూస్), వేణుగోపాల్ (హెచ్?డీఎస్), పి. సంతోష్ (టీఆర్ 9 న్యూస్) తదితరులు సభ్యులుగా ఉన్నారు. జర్నలిస్టుల హక్కుల సాధన, వృత్తి పరిరక్షణ కోసం హైదరాబాద్ జిల్లాలో ఉద్యమాలకు ఇదే ఆరంభమని, రాష్ట్రవ్యాప్తంగా టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో పోరాటాలు మరింత ఉధృతం అవుతాయని నాయకులు స్పష్టం చేశారు.

## మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వాల కృషి మత్స్యకారులు ఆర్థికంగా ఎదగాలి"

– ప్రకృతి పర్యావరణ సంస్థ సీఈవో మూగ జయశ్రీ





**హుజురాబాద్ / చెల్పూర్: జనవరి 20 భారతీయ వెలుగు ప్రతినిధి**

మత్స్యకారుల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాయని ప్రకృతి పర్యావరణ సంస్థ సీఈవో మూగ జయశ్రీ తెలిపారు. మత్స్యకారులు సంఘటితంగా ముందుకు వస్తే ఆర్థిక స్వావలంబన సాధించవచ్చని ఆమె పేర్కొన్నారు.

స్థానిక చెల్పూర్ రైతు వేదిక ప్రాంగణంలో కేంద్ర ప్రభుత్వం (ఎస్ ఎఫ్?ఏసీ) సహకారంతో ప్రకృతి పర్యావరణ సంస్థ ఆధ్వర్యంలో హుజురాబాద్ మత్స్యకార ఉత్పత్తిదారుల సంఘం సర్వసభ్య సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మూగ జయశ్రీ మాట్లాడుతూ, మత్స్య ఉత్పత్తిదారుల సంఘాల పనితీరు, నిర్వహణ విధానాలపై సభ్యులకు విస్తృత అవగాహన కల్పించారు.

మత్స్యకారులు ఆర్థికాభివృద్ధి సాధించాలంటే కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ సహకారంతో ఏర్పాటైన మత్స్యకార ఉత్పత్తి సంఘాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ఆమె అన్నారు. ఉత్పత్తి సంఘాల ద్వారా దళారీ వ్యవస్థను నియంత్రించి, మత్స్యకారులకు న్యాయమైన ధరలు లభించే అవకాశం ఉంటుందని వివరించారు. సంఘాల ద్వారా చేపల ఉత్పత్తి, నిల్వ, మార్కెటింగ్ వరకు అన్ని దశల్లో మత్స్యకారులకు మద్దతు లభిస్తుందని తెలిపారు.

ప్రభుత్వ రాయితీలు, వ్యవసాయ--మత్స్య ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యాలు, నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, చేపల నిల్వల కోసం ప్రత్యేక శీతలీకరణ కేంద్రాలు వంటి అనేక సదుపాయాలు మత్స్యకార ఉత్పత్తిదారుల సంఘాల ద్వారా అందుబాటులోకి వస్తాయని చెప్పారు. వీటిని సద్వినియోగం చేసుకుంటే ప్రతి మత్స్యకారుడు లాభాలు ఆర్జించి, వారి కుటుంబాలు ఆర్థికంగా ఎదగగలవని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో ప్రకృతి పర్యావరణ సంస్థ మత్స్యకార సంఘాల ప్రాజెక్ట్ ఇంచార్జ్ పి. వినోద్ కుమార్ మాట్లాడుతూ, మత్స్యకారుల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే సంస్థ ప్రధాన లక్ష్యమని, అందుకు అవసరమైన సాంకేతిక సహాయం, శిక్షణ కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తామని తెలిపారు. హుజురాబాద్ మత్స్యకార ఉత్పత్తిదారుల సంఘం చైర్మన్ గొడుగు సమ్మయ్య మాట్లాడుతూ, సంఘ సభ్యులందరూ ఐక్యంగా పనిచేస్తే మరిన్ని లాభాలు సాధించవచ్చని అన్నారు.

ఈ సమావేశంలో మత్స్యకార కమ్యూనిటీ హెడ్,

సీనియర్ పాత్రికేయులు అనుమాస రాజేందర్ మాట్లాడుతూ, మత్స్యకారుల సమస్యలు కేవలం ఒక్క వర్గానికే సంబంధించినవి కాదని, అవి సమాజం మొత్తానికి సంబంధించిన అంశాలని అన్నారు. మత్స్యకారులు సంఘటితంగా పోరాడుతూ అభివృద్ధి దిశగా ముందుకు సాగితే ప్రభుత్వాల నుంచి మరింత మద్దతు లభిస్తుందని చెప్పారు. మత్స్యకారుల హక్కులు, సమస్యలు ప్రజాప్రతినిధులు ప్రభుత్వాధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో మీడియా తన వంతు బాధ్యతగా అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో సంఘ డైరెక్టర్లు గొడుగు తిరుపతి, రాజు, భాస్కర్, ఈర్ల ప్రవీణ్, ఐలయ్య, రాజేందర్, రమేష్, పిట్టల రోజారాణి, తిరుపతి తదితరులు పాల్గొన్నారు. అలాగే చెల్పూర్, కనుకులగిద్దె, పాపక్కపల్లి, ఇప్పల్ నర్సింగాపూర్, కందుగుల, బోర్నపల్లి, జూపాక, వావిలాల, రాంపూర్, పోతిరెడ్డిపేట, జమ్మికుంట, వీణవంక గ్రామాలకు చెందిన మత్స్య సంఘాల అధ్యక్షులు ఆల్లా రమేష్, గంట శ్రీనివాస్, పంజా రమేష్, నరసన్న, చంద్రమౌళి, గువ్వల రవి తదితరులు మరియు పెద్ద సంఖ్యలో మత్స్యకారులు హాజరయ్యారు.

ఈ సమావేశం మత్స్యకారుల్లో నూతన ఉత్సాహాన్ని నింపిందని, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ముందుకు సాగేందుకు ఇది దోహదపడుతుందని పాల్గొన్న మత్స్యకారులు అభిప్రాయపడ్డారు.

## ఆయిల్?పామ్ సాగుపై రైతులకు అవగాహన

– అశ్వరావుపేట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ, తోటల సందర్శన



**భారతీయ వెలుగు ప్రతినిధి రాజన్న సిరిసిల్ల**

రాజన్న సిరిసిల్ల జిల్లా రైతుల్లో ఆయిల్ పామ్ సాగుపై అవగాహన పెంపొందించడంతో పాటు, ఆయిల్ పామ్ తోటల్లో అంతర్గత పంటలు, బోర్డర్ పంటల సాగు ద్వారా అదనపు ఆదాయం పొందే మార్గాలను వివరించేందుకు అశ్వరావుపేట ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీతో పాటు ఆయిల్?పామ్ తోటల క్షేత్ర స్థాయి సందర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులు ముందుగా అశ్వరావుపేటలోని ఆయిల్?పామ్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీని సందర్శించారు. ఈ సందర్భంగా ఫ్రెష్ ఫ్రూట్ బంచ్ లు (ఎఫచవతీతీచఫ్బి) స్వీకరణ, తూకం విధానం, ప్రాసెసింగ్ ప్రక్రియ, ఆయిల్ వెలికితీత, నాణ్యత ప్రమాణాలు, రైతులకు చెల్లింపుల విధానం తదితర అంశాలపై అధికారులు రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం రైతులను రైతు ఏలేటి కిషోర్?కు చెందిన ఆయిల్ పామ్ తోటకు తీసుకెళ్లి క్షేత్ర స్థాయి శిక్షణ అందించారు. ఆయిల్ పామ్ మొక్కల మధ్యలో అంతర పంటలుగా కోకోవా, వక్క (అరెకానట్) సాగు చేయడం, తోట సరిహద్దుల వెంట బోర్డర్ పంటలుగా కొబ్బరి, దాల్చిన చెక్క సాగు చేస్తున్న విధానాన్ని రైతులకు ప్రత్యక్షంగా చూపించారు. ఆయిల్ పామ్ తో పాటు అంతర, బోర్డర్ పంటలను సమన్వయంగా సాగు చేయడం ద్వారా ఒకే సమయంలో మల్టీపుల్ క్రాప్స్ పండించి అదనపు ఆదాయం ఎలా పొందవచ్చో వివరించారు. అదేవిధంగా రైతులు సమీప ప్రాంతాల్లోని వివిధ వయసుల ఆయిల్?పామ్ తోటలను సందర్శించి, మొక్కల పెరుగుదల దశలు, దిగుబడుల్లో తేడాలు, నిర్వహణ పద్ధతులపై అవగాహన పొందారు. ఈ సందర్శన రైతుల్లో ఆయిల్?పామ్ సాగుపై విశ్వాసాన్ని పెంచడంతో పాటు, మల్టీ క్రాపింగ్ విధానం ద్వారా దీర్ఘకాలిక, స్థిరమైన ఆదాయం సాధ్యమవుతుందనే నమ్మకాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా హార్టికల్చర్ ఆఫీసర్ గోవర్ధన్, ప్రియునిక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ అసిస్టెంట్ మేనేజర్ ప్రేంసాయి రెడ్డి, క్లస్టర్ ఆఫీసర్ శ్రీకాంత్ తో పాటు సిరిసిల్ల జిల్లా రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## యశోద హాస్పిటల్ లో మోకాళ్ళ మార్పిడి కి అత్యాధునిక రోబోటిక్ శస్త్ర చికిత్సలు .

**భారతీయ వెలుగు ప్రతినిధి కరీంనగర్ జనవరి 20**

హైదరాబాద్ లోని సోమాజిగూడ యశోద ఆసుపత్రి లో ఆర్థోపెడిక్ శాస్త్ర చికిత్స లు విజవంతం గా నిర్వహించడం జరుగుతుందని ఎస్ ఆర్ కన్సల్టెంట్ ఆర్థోపెటిక్ సర్జన్ డాక్టర్ సునీల్ దాచేపల్లి అన్నారు.కరీంనగర్ యశోద ఆసుపత్రిలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో డాక్టర్ సునీల్ దాచేపల్లి మాట్లాడుతూ ప్రపంచస్థాయి ఆర్థోపెడిక్ ట్రీట్మెంట్ హైదరాబాద్ సోమాజిగూడ ఆస్పత్రిలో లభిస్తుందని తెలిపారు.మోకాళ్ళ తుంటి నొప్పుల కు అనేక పెయిన్ క్లియర్ మందులను వాడడం వల్ల కిడ్నీ సమస్యలతో పాటు ఇతర అవయవాల పైన ప్రభావం చూపే అవకాశం ఉందని తెలిపారు.మోకాలు తుంటి మార్పిడి నేడు రోబోటిక్ శాస్త్ర చికిత్స ద్వారా




సులభతరం అయిందని అన్నారు. మోకాలు తుంటి మార్పిడి చేసుకోవాల్సిన అత్యవసరం సొంత పనులు చేసుకొని పరిస్థితి నడవలేని స్థితి ఏర్పడినప్పుడు మాత్రమే ఈ శస్త్ర చికిత్సలు చేసుకోవాలన్నారు. ఇతర దేశాలతో పాటు భారతదేశంలోని ఢిల్లీ వంటి మహానగరాల నుండి హైదరాబాద్ యశోద ఆస్పత్రి సోమాజిగూడ కు ఈ వైద్యం కోసం వస్తున్నారని తెలిపారు. ఈ వైద్యం కోసం బయటి దేశాలలో 20 లక్షల రూపాయల నుండి ఆపైన ఖర్చు అవుతుందని అదే యశోద సోమాజిగూడ ఆస్పత్రిలో రెండు మూడు లక్షల లోనే ఖర్చు అవుతుందని తెలిపారు.రోబోటిక్ శస్త్ర శిక్ష విధానంతో మోకాలు మార్పిడి చేసిన వెంటనే నాలుగు గంటల్లో నడిచే అవకాశం ఉంటుందన్నారు. మూడు రోజులలో ఆసుపత్రి నుండి ఇంటికి వెళ్లే అవకాశంఉంటుందన్నారు.తను చేసిన రోబోటిక్ చికిత్సల వల్ల చాలామంది మోకాలు, తుంటి మార్పుడితో సంతోషంగా నడుస్తూ ఉన్నారన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఒక సంవత్సరానికి ఇలాంటి సర్జరీలు 30 లక్షల వరకు దాదాపుగా అవుతున్నాయన్నారు. భారతదేశంలో మూడు లక్షలకు పైగా ఈ సర్జరీలు అవుతున్నాయన్నారు. మోకాలు తుంటి మార్పిడిలో ఉపయోగించే పరికరాల నాణ్యతను మెరుగుగా ఉపయోగించుకుంటే మళ్లీ మళ్లీ శస్త్ర చికిత్సలు చేసే అవసరం రాదని తెలిపారు.ఈ మోకాలు తుంటి మార్పిడి రోబోటిక్ శాస్త్ర చికిత్స తర్వాత వైద్యుల సూచనతో సూచనలను పాటిస్తూ వాకింగ్ తో పాటు ఇతర పద్ధతులను అనుసరించినట్లయితే దీర్ఘకాలం పాటు సమస్యలు తల ఎత్తవని సూచించారు. మోకాలు నొప్పులకు ఇంజక్షన్ ద్వారా వైద్యం చేసుకుంటే ఒకటి రెండు నెలలు మాత్రమే ఉపశమనం ఉంటుందని అందుకు బదులు శస్త్ర చికిత్సతో శాశ్వత పరిష్కారం ఎంచుకోవడం మేలన్నారు. నేడు భారతదేశంలో అందులో హైదరాబాదు లో వైద్య చికిత్సలు మెరుగుగా ఉంటున్నాయని హైదరాబాదు హెల్త్ హబ్ గా పేరు వస్తుందని తెలిపారు రోబోటిక్ శస్త్ర చికిత్సను వినియోగించుకోవాలని తెలిపారు.

## గజ్వేల్ ఆర్ అండ్ ఆర్ కాలనీ ఎర్రవల్లి పోచమ్మ ఆలయం వద్ద బోర్ వేయించిన ఎన్ సీ సంతోష్

**గజ్వేల్ జనవరి 20, భారతీయ వెలుగు**

ఎర్రవల్లి సింగారం గ్రామ ప్రజల బాధల్లో కష్టాల్లో భాగస్వామిని అవుతా, ప్రజల అభివృద్దె ధ్యేయంగా ముందుకు వెళ్తా : సిద్ధిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్ సీ సంతోష్ ద్దిపేట జిల్లా గజ్వేల్ ఆర్ అండ్ ఆర్ కాలనీ ఎర్రవల్లి పోచమ్మ ఆలయం వద్ద, మంగళవారం సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ సీ సంతోష్ సొంత నిధులతో బోర్ వేయించగా, పుష్కలంగా నీరు రావడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా ఎన్.సి సంతోష్ మాట్లాడుతూ, ఆర్ అండ్ ఆర్ కాలనీ వాసుల కోరిక మేరకు పోచమ్మ దేవాలయం వద్ద బోర్ వేయించడం జరిగిందని రాబోయే కాలంలో మరింత అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ఎన్నికల లో కౌన్సిలర్ గా పోటీ చేయడం జరుగుతుందని ప్రజలు ఆశీర్వదించాలని కోరారు

## పటాన్చెరు లో ఘనంగా ఉర్సు ఉత్సవాళ్ళ

**భారతీయ వెలుగు పటాన్చెరు జనవరి 20**

**– హాజరత్ సయ్యద్ మురాడ్ అలీ షా దర్గా ఉర్సు ఉత్సవాల్లో పాల్గొన్న బీఆరచవతీతీచస్ నాయకులు మాద్రి పృథ్వీరాజ్ గారు.**

పటాన్ చెరు డివిజన్ పరిధిలోని హాజరత్ సయ్యద్ మురాడ్ అలీ షా దర్గా లో నిర్వహించిన ఉర్సు ఉత్సవాల్లో బీఆరచవతీతీచస్ నాయకులు, వీణ= ఫౌండేషన్ కో–ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్ గారు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా పృథ్వీరాజ్ గారు మాట్లాడుతూ, ఉర్సు ఉత్సవాలు ఆధ్యాత్మికతతో పాటు సమాజంలో సౌహార్దం, శాంతి మరియు ఐక్యతను పెంపొందించే సంప్రదాయ కార్యక్రమాలని పేర్కొన్నారు. ప్రజలందరి శ్రేయస్సు, సుఖసంతోషాలు మరియు అభివృద్ధి కోసం ఇలాంటి వేడుకలు ప్రేరణగా నిలుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు లియాకత్ అలీ గారు, బషీర్ గారు, ఆదిత్య రెడ్డి గారు, మైనారిటీ సోదరులు, వీూ= యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారి మీడియా సమావేశం...

**భారతీయ వెలుగు సంగారెడ్డి జనవరి 20**

**సంగారెడ్డి మీూూ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు , సంగారెడ్డి మున్సిపల్ ఇంచార్జి రాజనర్సు గారితో కలసి విలేకరుల సమావేశం...**
**కాంగ్రెస్ బాకీ కార్డు ఆవిష్కరించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు...**
**చింత ప్రభాకర్ గారు మాట్లాడుతూ. ..**

## సూచిక బోర్డు కనబడక రోడ్డు ప్రమాదాలు

**గజ్వేల్ జనవరి 20, భారతీయ వెలుగు**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం అహ్మదిపుర్ ఎక్స్ రోడ్ గజ్వేల్ నుండి సిద్దిపేట్ వెళ్లే దారిలో సూచిక బోర్డు కనబడకుండా రోడ్డుపైన ఇరువైపులా పైపులు వాటర్ డబ్బాలు పెట్టి రోడ్డుపైన వెళుతున్న వాహనదారులకు ముందు రోడ్డు కనపడక తరచూ ప్రమాదాలు జరుగుతున్న పట్టించుకోవడం లేదు పక్కనే ప్రైవేట్ స్కూల్ కూడా ఉండడంతో స్కూలు నుంచి వచ్చే పిల్లలకు కూడా ప్రమాదకరంగా మారినది పర్మిషన్ లేకుండా రోడ్డుపైన పెట్టి నడిపిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామపంచాయతీ సెక్రెటరీ కుమార్ స్వామి గ్రామ విలేజి సర్పంచ్ బ్యాగరి ప్రభాకర్ వెంటనే స్పందించి రోడ్డుపైన పెట్టిన డబ్బాలను తొలగించాలని గ్రామ ప్రజలు కోరడం జరిగినది

Publishers Gunnala lavanya Printers VASISTA PRINTERS Pothuganti Rajanna, 18-97#306, 3rd Floor, Rajini gandha Complex , kamala Nagar, Chaitanyapuri, Rangareddy, Telangana, 500060 Aditar Gunnala Anilreddy Phone 9642844456, 9705043131